News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక


Website cknewstv.in

సంపుటి : 03 | సంచిక :288 | ఖమ్మం | శనివారం నవంబర్ 29, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## త్వరలోనే వెనెజులా భూభాగంపై దాడి చేస్తాం

### ట్రంప్ సంచలన ప్రకటన



- డ్రగ్స్ మాఫియాను అంతం చేయడమే లక్ష్యమన్న అమెరికా
- ఇప్పటికే కరేబియన్ సముద్రంలో భారీగా అమెరికా బలగాలు
- మదురో సర్కార్ టార్గెట్‌గా అమెరికా అడుగులు

వెనెజూలా కేంద్రంగా పనిచేస్తున్న మాదకద్రవ్యాల నెట్‌వర్క్‌పై కఠిన చర్యలు తీసుకుంటామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. త్వరలోనే వెనెజూలా భూభాగంపై సైనిక ఆపరేషన్లు చేపడతామని స్పష్టం చేశారు. సముద్ర మార్గంలో డ్రగ్స్ రవాణాను అడ్డుకునే ప్రయత్నాలు ఆశించిన ఫలితాలు ఇవ్వడం లేదని,

వివరాలు 2లో..



## పంచాయతీ ఎన్నికలపై స్టే ఇవ్వలేం

### ఎలక్షన్ పెట్టాలని చెప్పిన మేమే.. స్టే ఎలా ఇస్తం

- పాత విధానంలో ఎన్నికలు పెట్టాలని కూడా చెప్పాం
- నోటిఫికేషన్ వచ్చాక కోర్టుల జోక్యం ఉండొద్దన్న ఈసీ
- సబ్ క్యాటగిరీ రిజర్వేషన్లపై హైకోర్టులో వాదనలు
- 6 వారాల్లో కౌంటర్ వేయాలని ప్రభుత్వానికి ఆదేశం
- తదుపరి విచారణ 8 వారాలకు వాయిదా

వివరాలు 2లో..

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు మార్గం సుగమమైంది. ఎన్నికల్లో రిజర్వేషన్లపై ప్రభుత్వం జారీ చేసిన జీవో నెం.46పై స్టే ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరించింది. ఈ జీవోను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై శుక్రవారం విచారణ చేపట్టిన ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని ధర్మాసనం,

## గ్లోబల్‌లో గుర్తుండిపోయేలా..

- ప్రతిష్ఠాత్మకంగా తెలంగాణ రైజింగ్ సమిట్
- సమీపంలో మూడు హెలిప్యాడ్లు
- 10 జీబీపీఎస్‌తో నిరంతర ఇంటర్నెట్ సేవలు
- కట్టుదిట్టమైన భద్రత, అణువణువునా తనిఖీలు
- ఏర్పాట్లపై ఉన్నతాధికారుల సమీక్ష



'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్ 2047'ను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం మీర్‌ఖాన్‌పేటలోని ఫ్యూచర్ సిటీలో వచ్చే నెల 8, 9 తేదీల్లో నిర్వహించనున్న ఈ అంతర్జాతీయ సదస్సుకు యుద్ధప్రాతిపదికన పనులు జరుగుతున్నాయి. సుమారు 100 ఎకరాల విస్తీర్ణంలో నిర్వహించనున్న ఈ సదస్సును విజయవంతం చేయడంపై అన్ని శాఖల సమన్వయ సమావేశాన్ని శుక్రవారం ఫ్యూచర్ సిటీలో నిర్వహించారు. జాతీయ, అంతర్జాతీయ పారిశ్రామికవేత్తలు హాజరు కానున్న ఈ సదస్సులో అతిథులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులు సమగ్రంగా చర్చించారు. కీలక నిర్ణయాలు తీసుకున్నారు. వీటిపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సమక్షంలో చర్చించి తుది నిర్ణయం తీసుకోనున్నారు.

**గ్లోబల్ రైజింగ్ సమిట్ కోసం రూపు దిద్దుకుంటున్న రహదారులు**

టి–ఫైబర్ ఆధ్వర్యంలో 10 గిగా బైట్స్ పర్ సెకండ్(జీబీపీఎస్) వేగంతో సదస్సు జరిగే రెండు

వివరాలు 2లో..

## భారత్‌కు వస్తున్న పుతిన్... పర్యటన తేదీలు ఖరారు



- డిసెంబర్ 4, 5 తేదీల్లో భారత్‌లో పర్యటించనున్న పుతిన్
- వార్షిక శిఖరాగ్ర సమావేశంలో పాల్గొననున్న రష్యా అధ్యక్షుడు
- ప్రధాని మోదీతో ద్వైపాక్షిక సంబంధాలపై చర్చలు
- పుతిన్‌కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రత్యేక విందు

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారత పర్యటన ఖరారైంది. 23వ భారత్-రష్యా వార్షిక శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనేందుకు ఆయన డిసెంబర్ 4, 5 తేదీల్లో భారతదేశంలో పర్యటించనున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ఆహ్వానం మేరకు పుతిన్ భారత్‌కు వస్తున్నారని, ఈ పర్యటన తేదీలను భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ శుక్రవారం అధికారికంగా ప్రకటించింది. రష్యా వార్తా సంస్థ క్రెమ్లిన్ కూడా ఈ విషయాన్ని ధృవీకరించింది.ఈ పర్యటనలో భాగంగా పుతిన్ ఢిల్లీలో ప్రధాని మోదీతో కీలక చర్చలు జరుపుతారు. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు,

వివరాలు 2లో..

## కేసీఆర్ దీక్ష ఓ నాటకం.. సోనియా వల్లే తెలంగాణ వచ్చింది

హైదరాబాద్: బీఆర్ఎస్ చేపట్టనున్న దీక్షా దివాస్‌పై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ విమర్శలు గుప్పించారు. శుక్రవారం (నవంబర్ 28) గాంధీ భవన్లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కేసీఆర్ తెలంగాణ సెంటిమెంట్?ను వాడుకున్నారని.. ఇప్పుడు ఉనికి కోసం దీక్షా దివాస్ పేరుతో బీఆర్ఎస్ మళ్లీ సెంటిమెంట్ రాజేసే ప్రయత్నం చేస్తోందని ఫైర్ అయ్యారు. తెలంగాణ

వివరాలు 2లో..



## ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన శ్రీరాముడి విగ్రహాన్ని ఆవిష్కరించిన ప్రధాని మోదీ

- గోవాలో 77 అడుగుల శ్రీరాముడి విగ్రహం
- ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రాముడి విగ్రహంగా గుర్తింపు
- 'స్టాచ్యూ ఆఫ్ యూనిటీ' శిల్పి రామ్ సుతార్ రూపకల్పన
- ఉడిపిలో లక్ష కంఠ గీతా పారాయణంలో పాల్గొన్న ప్రధాని
- ఉడిపి సుపరిపాలన నమూనాను గుర్తు చేసుకున్న మోదీ

వివరాలు 2లో..



## కాంట్రాక్టర్ల కోసమే కాళేశ్వరం..

### కామారెడ్డి జిల్లాలో ఒక్క ఎకరాకూ నీళ్లు రాలే



- ప్యాకేజీ 22 ద్వారా రెండో వంతు భూ సేకరణ కూడా చేయలేదు
- పనులు చేయకున్నా కాంట్రాక్టర్లకు పైసలు ముట్టినయ్
- నన్ను కుటుంబం నుంచి పంపి శునకానందం పొందుతుండ్రు
- కుట్ర చేసి నన్ను కేసీఆర్?కు దూరం చేసిండ్రు
- బీసీ రిజర్వేషన్ల విషయంలో బీజేపీ, కాంగ్రెస్? పార్టీలు ద్రోహులే
- ఇంత అర్జెంట్ గా పంచాయతీ ఎన్నికల అవసరమేముంది?

కామారెడ్డి: కాళేశ్వరం ప్రాజెక్టుతో కామారెడ్డి ప్రాంతంలోని ఒక్క ఎకరానికి కూడా నీళు రాలేదని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆరోపించారు. ఇవాళ ఆమె కామారెడ్డిలో మీడియాతో మాట్లాడారు.. కామారెడ్డి జిల్లాకు ఉద్దేశించిన ప్యాకేజీ 21, 22 ద్వారా కాంట్రాక్టర్లకు డబ్బులు వచ్చాయి కానీ, ప్రజలకు మేలు జరగలేదని విమర్శించారు. కాళేశ్వరం ప్యాకేజ్ 22 ద్వారా కామారెడ్డికి నీళ్లు ఇచ్చేందుకు ప్లాన్ చేశారని ఇందుకు రూ. 1446 కోట్లు అవసరమైతే రూ. 450 కోట్లు మాత్రమే ఇచ్చారన్నారు. దీంతో కామారెడ్డి ప్రాంతానికి నీళ్లు వస్తాయా? అని ప్రశ్నించారు.

వివరాలు 2లో..

## థాయ్‌లాండ్‌ను ముంచెత్తిన వరదలు... 145 మంది మృతి



- థాయ్‌లాండ్‌లో వరద విలయం
- సోంగ్‌ఖ్లా ప్రావిన్స్‌లో అత్యధికంగా 110 మంది మృతి
- 36 లక్షల మంది ప్రజలు ప్రభావితం
- భారీ వర్షాలతో మునిగిపోయిన హ్యాట్ యాయ్ నగరం

దక్షిణ థాయ్‌లాండ్‌లో సంభవించిన తీవ్ర వరదలు పెను విషాదాన్ని మిగిల్చాయి. ఈ జల ప్రళయంలో మరణించిన వారి సంఖ్య 145కి చేరినట్లు అధికారులు శుక్రవారం వెల్లడించారు. అసోసియేటెడ్ ప్రెస్ కథనం ప్రకారం, కొన్ని రోజులుగా కురుస్తున్న కుండపోత వర్షాల కారణంగా 12 దక్షిణ ప్రావిన్సుల్లోని 12 లక్షల కుటుంబాలకు చెందిన సుమారు 36 లక్షల మంది ప్రజలు తీవ్రంగా ప్రభావితమయ్యారు. వరద నీరు నెమ్మదిగా తగ్గుముఖం పడుతుండటంతో సహాయక చర్యలు ముమ్మరం చేసినట్లు విపత్తు నివారణ శాఖ తెలిపింది.ప్రభుత్వ అధికార

వివరాలు 2లో..



## ఏది నిజం.. అబద్ధం..

### గందరగోళంగా మావోయిస్టుల లేఖలు

- కొనసాగుతున్న లొంగుబాట్లు, ఎన్ కౌంటర్లు
- మల్లా రాజిరెడ్డి చనిపోయినట్టు ప్రచారం
- దేవ్ జీ పోలీసుల అదుపులో ఉన్నారంటున్న కొందరు
- సామూహికంగా లొంగిపోతామంటున్న ఎంఎంసీ జోనల్ కమిటీ

హైదరాబాద్: మావోయిస్టు పార్టీ లేఖలు గందరగోళానికి తెరతీస్తున్నాయి. ఎంఎంసీ కమిటీ మూడు రోజుల క్రితం రాసిన లేఖకు, లెటర్ ను పరిశీలిస్తే ఇది అర్థమవుతోంది. ఈ నెల 24న మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్ గఢ్ జోనల్ కమిటీ పేరుతో ఒక లేఖ విడుదలైంది. కూంబింగ్ ఆపేస్తే ఆయుధాలు వదిలేస్తామని, ఈ విషయాన్ని సెంట్రల్ కమిటీకి కూడా చెప్పామని, ఇందుకోసం ఫిబ్రవరి 15 వ తేదీ వరకు గడువు ఇవ్వాలని కోరారు. ఆపరేషన్ కగార్ మొదలైనప్పటి నుంచి ఈ లేఖల

వివరాలు 2లో..

# కాంట్రాక్టర్ల కోసమే కాళేశ్వరం..

## కామారెడ్డి జిల్లాలో ఒక్క ఎకరాకూ నీళ్లు రాలే

- మొదటి పేజి తరువాయి

మొత్తం 1500 ఎకరాల ల్యాండ్ అవసరమైతే రెండో వంతు భూసేకరణ కూడా చేయలేదన్నారు. కొండం చెరువు కెపాసిటీని తగ్గించారని, ప్రాజెక్ట్ వ్యయం మాత్రం తగ్గించలేదని అన్నారు. కాళేశ్వరం 21, 22 ప్యాకేజ్ ల కారణంగా ప్రజలకు మేలు జరగలేదని, కాంట్రాక్టర్లకు మాత్రమే డబ్బులు ముట్టాయన్నారు. గత ప్రభుత్వం చేపట్టిన పనులు ఈ ప్రభుత్వం కొనసాగించాలన్నారు. కాళేశ్వరం పనులు కొనసాగించకపోతే కామారెడ్డికి వేరే ఏ మార్గంలో నీళ్లు తెస్తారో ప్రభుత్వం చెప్పాలని అన్నారు.

**కుట్రలతో కుటుంబం నుంచి దూరం చేసిండ్రు**

తనను కుట్ర చేసి కుటుంబం నుంచి దూరం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో చాలా బాధపడ్డానని, తనను కుటుంబం నుంచి పంపించిన వారు శునకానందం పొందారని అన్నారు. తాను జైల్లో ఉన్నప్పుడు తన పిల్లల కన్నా కూడా మా అమ్మ ఆరోగ్యం గురించే ఎక్కువ బాధపడ్డానని కవిత అన్నారు. తెలంగాణ అనే మరో కుటుంబం తనకు ఉందని, వారి కోసం ధైర్యంగా పనిచేస్తానని అన్నారు.
బీసీ రిజర్వేషన్ల కోసం కాంగ్రెస్, బీజేపీని నిలదీస్తూనే ఉంటం ఇక కామారెడ్డికి చాలా ప్రత్యేకత ఉందని, ఇక్కడ నుంచే కాంగ్రెస్ పార్టీ బీసీ డిక్లరేషన్ ప్రకటించిందన్నారు. రేవంత్ రెడ్డి బీసీ ద్రోహి అని ఇప్పటికే ప్రకటించామని, బీసీ రిజర్వేషన్ల విషయంలో మొదటి ద్రోహి బీజేపీ, రెండో ద్రోహి కాంగ్రెస్ అని తెలిపారు. ఆ రెండు పార్టీలను తాము నిలదీస్తూనే ఉంటామని అన్నారు.
ఇంత అర్జెంట్ గా పంచాయతీ ఎన్నికల అవసరమేముందని కవిత ప్రశ్నించారు. దేశంలో ఏ మార్పు రావాలన్న రాజకీయాల ద్వారానే సాధ్యమని, సర్పంచ్ ఎన్నికల్లో ఓట్ల కోసం వచ్చే పార్టీలను యువత ప్రశ్నించాలని అన్నారు. వారు ఏం చేస్తారో మాట తీసుకోవాలని, గెలిచాక చేయకపోతే తాట తీయాలని పిలుపునిచ్చారు.

# గ్లోబల్‌లో గుర్తుండిపోయేలా..

- మొదటి పేజి తరువాయి

రోజుల పాటు నిరంతర ఇంటర్నెట్ కోసం ఏర్పాట్లు చేస్తున్నారు. దీని ద్వారా సుమారు 10వేల మందికి వైఫై ఉచితంగా లభిస్తుంది. సదస్సు ప్రాంగణానికి అనుమతి ఉన్న వారికి మాత్రమే వైఫై పాస్‌వర్డ్ ఇస్తారు.

సదస్సు సమీపంలో 3 హెలిప్యాడ్‌లను నిర్మించారు. సదస్సుకు చేరుకోవడానికి వీలుగా హైదరాబాద్– శ్రీశైలం జాతీయ రహదారి నుంచి ఫ్యూచర్ సిటీ అథారిటీ వరకు రహదారులను మరమ్మతు చేస్తున్నారు. సదస్సు పరిసరాల్లో కొత్తవి రూపుదిద్దుకుంటున్నాయి.

సదస్సు నిర్వహణపై వచ్చే నెల 4, 5 తేదీల్లో ప్రాంగణం వెలుపలి భాగంలో 'డ్రై రన్' నిర్వహించనున్నారు. ఈవెంట్ అచ్చంగా 8, 9 తేదీల్లో ఎలా జరుగుతుందో.. అలా రిహార్సల్ చేసి ప్రతి ఒక్కటీ చెక్ చేసుకుంటారు. 6వ తేదీన ప్రాంగణం లోపల ఈ ప్రక్రియ నిర్వహిస్తారు.

అతిథుల వాహనాల పార్కింగ్‌కు ఆరు స్థలాలను ఎంపిక చేశారు. సదస్సు సమీపానికి ముఖ్యమంత్రి, ఇతర అతి ముఖ్యుల వాహనాలకు మాత్రమే అనుమతి ఉంటుంది. మిగిలిన పార్కింగ్‌లు దాదాపు కిలోమీటరు దూరంలో ఉంటాయి. అతిథుల వాహనాలన్నీ సమీపంలోని అమెజాన్ డేటా సెంటర్ ప్రాంగణంలో నిలిపి ఉంచి.. అక్కడి నుంచి వారిని ప్రత్యేక విద్యుత్ వాహనాల్లో సదస్సు వద్దకు తరలిస్తారు. పోలీసులు, అధికారులు, మీడియాకు వేర్వేరు చోట్ల పార్కింగ్ కేటాయించారు. వారు అక్కడి నుంచి సదస్సుకు చేరుకోవాలి.

ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తుపై ప్రత్యేకంగా ఆదేశాలు జారీచేశారు. కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయనున్నారు. ఎప్పటికప్పుడు అణువణువునా తనిఖీలు చేపడతారు.

అతిథులు, ఉద్యోగులు, ఇతరులకు ఎలాంటి ఆరోగ్య సమస్య ఎదురైనా సత్వర వైద్యసేవలందించేందుకు వీలుగా ఏర్పాట్లు చేస్తున్నారు. గుండెపోటు వంటి అత్యవసర పరిస్థితుల్లోనూ వైద్యసేవలందించే అత్యాధునిక అంబులెన్సు ఒకటి.. సాధారణ వైద్యసేవలందించే అంబులెన్సులు రెండింటిని అందుబాటులో ఉంచుతున్నారు. ప్రాంగణంలో వైద్యసేవలందించేందుకు 10 పడకలు ఉంటాయి.

నిరంతర విద్యుత్ సరఫరా కోసం ప్రత్యేకంగా ట్రాన్స్‌ఫార్మర్లను, స్తంభాలను ఏర్పాటు చేశారు. విద్యుత్ సరఫరాతో సంబంధం లేకుండా.. ప్రత్యేక జనరేటర్లను నెలకొల్పనున్నారు.

సదస్సు ప్రాంగణంలో సుమారు 2 వేల మంది అతిథులు కూర్చొనేలా.. వారికి పక్కనే మీడియాకు ఏర్పాట్లు చేస్తున్నారు.

ప్రధాన సదస్సు ప్రాంగణాన్ని ఆనుకునే వివిధ రంగాలకు సంబంధించిన 45 స్టాళ్లను నెలకొల్పనున్నారు. ఇందులో ప్రభుత్వ శాఖలకు సంబంధించినవి.. ప్రైవేటు రంగాలవి కూడా ఉంటాయి.

ప్రధాన వేదికలు కాకుండా.. సాంస్కృతిక కార్యక్రమాల కోసం నాలుగు వేదికలను ఏర్పాటు చేస్తున్నారు.

వీలైనంత మేరకు కాలుష్య రహితంగా సదస్సును నిర్వహించాలని నిర్ణయించారు. సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్‌ను తక్కువగా వినియోగించాలని నిర్ణయించారు.

9వ తేదీన సదస్సు ప్రాంగణం వెలుపల ప్రత్యేకంగా డ్రోన్ ప్రదర్శనకు ఏర్పాట్లు చేస్తున్నారు. దేదీప్యమైన వెలుగులు విరజిమ్మే బాణాసంచా కాల్చనున్నారు.

సదస్సు ముగిసిన అనంతరం 10, 11 తేదీల్లో సదస్సు ప్రాంగణాన్ని, స్టాళ్లను సందర్శించడానికి సాధారణ ప్రజలకు అనుమతిస్తారు. ఈ సమావేశంలో టీజీఐఐసీ ఎండీ శశాంక, ప్రొవిజన్స్ అండ్ లాజిస్టిక్స్ ఐజీ రమేశ్, రాచకొండ సీపీ సుధీర్‌బాబు, దక్షిణ తెలంగాణ డిస్కం సీఎండీ ముషారఫ్, గృహ నిర్మాణ సంస్థ ఎండీ వీపీ గౌతం, స్పీడ్ అడిషనల్ సీఈవో ఈవీ నర్సింహారెడ్డి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి, జలమండలి ఎండీ అశోక్‌రెడ్డి, టీ ఫైబర్ ఎండీ వేణుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

హౌసింగ్ బోర్డ్ ఎండీ గౌతంను ఏర్పాట్ల గురించి అడిగి తెలుసుకుంటున్న టీజీఐఐసీ ఎండీ శశాంక.. పక్కన రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి

**సెల్‌టవర్స్ ఆన్ వీల్స్**

సుమారు 3వేల మంది దేశ, విదేశీ అతిథులు ఈ సదస్సుకు హాజరవుతారని అంచనా. ముఖ్యమంత్రి, మంత్రులు, ప్రభుత్వ అధికారులు, పోలీసులు, ఇతర సేవలందించే వారిని కలుపుకొంటే సుమారు 5వేల మంది వరకు ప్రాంగణం లోపల, బయట ఉండే అవకాశాలున్నాయి. వీరందరికీ సెల్‌ఫోన్ సేవల్లో ఎలాంటి అంతరాయం రాకుండా ఉండేందుకు.. 'సెల్ టవర్ ఆన్ వీల్స్ విధానంలో బీఎస్ఎన్ఎల్, ఎయిర్‌టెల్, ఒడాఫోన్, జియో తదితర నెట్‌వర్క్‌ల టవర్స్‌ను ప్రత్యేకంగా ఏర్పాటు చేయనున్నారు. మొబైల్ నెట్‌వర్క్‌లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

**ఆహార సరఫరా బాధ్యత ఓ స్టార్ హోటల్‌కు**

అవసరమైన మేరకు నీటిని సరఫరా చేసే బాధ్యతను, మురుగునీరు వ్యవస్థ సక్రమంగా పనిచేసేలా చూసే బాధ్యతను జలమండలికి అప్పగించారు.

అంతర్జాతీయ సదస్సు కావడంతో.. దీన్ని సజావుగా నిర్వహించడానికి వీలుగా.. ఒక ప్రైవేటు ఈవెంట్ సంస్థకు నిర్వహణ బాధ్యతలను అప్పగించారు.

మూడు భోజన కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో ఒకటి వీవీఐపీలకు, రెండు అతిథుల కోసం కేటాయించారు. భోజనాలు, ఇతర ఆహార సరఫరాకు హైదరాబాద్‌కు చెందిన ఒక ప్రముఖ స్టార్ హోటల్‌ను ఎంపిక చేశారు.

పారిశుద్ధ్య పరిరక్షణ బాధ్యతను స్థానిక మున్సిపాలిటీకి అప్పగించారు. ప్రాంగణాన్ని సుందరంగా తీర్చిదిద్దే పనులను హెచ్ఎండీఏకు ఇచ్చారు.

# థాయ్‌లాండ్‌ను ముంచెత్తిన వరదలు... 145 మంది మృతి

- మొదటి పేజి తరువాయి

ప్రతినిధి సిరిపాంగ్ అంగ్‌కాసాకుల్కియాట్ మాట్లాడుతూ... ఎనిమిది ప్రావిన్సుల్లో 145 మంది మరణించగా, ఒక్క సోంగ్‌ఖ్లా ప్రావిన్స్‌లోనే 110 మంది ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. ముఖ్యంగా, ఆ ప్రాంతంలోని అతిపెద్ద నగరమైన హ్యాట్ యాయ్‌లో వరద తగ్గాక, శిథిలాల కింద చిక్కుకున్న మరిన్ని మృతదేహాలను సహాయక బృందాలు వెలికితీస్తున్నాయి. పరిస్థితి తీవ్రత దృష్ట్యా ప్రధాని అనుతిన్ చార్న్‌విరాకుల్ సోంగ్‌ఖ్లాలో అత్యవసర పరిస్థితిని ప్రకటించారు. ఇది మునుపెన్నడూ చూడని విపత్తు అని ఆయన అభివర్ణించారు.
స్థానిక ఆసుపత్రులపై భారం తగ్గించడానికి హ్యాట్ యాయ్ హాస్పిటల్ కోసం ప్రత్యేకంగా ఎనిమిది ఫీల్డ్ ఆసుపత్రులను ఏర్పాటు చేశారు. అత్యవసర వైద్యం అవసరమైన 20 మంది రోగులను గురువారం హెలికాప్టర్ల ద్వారా సురక్షిత ప్రాంతాలకు తరలించారు. హ్యాట్ యాయ్ జిల్లాలో ఏర్పాటు చేసిన 16 పునరావాస కేంద్రాలకు 16,000 మందికి పైగా ప్రజలను తరలించినట్లు అధికారులు తెలిపారు.
గతవారం కేవలం మూడు రోజుల్లోనే హ్యాట్ యాయ్, దాని పరిసర ప్రాంతాల్లో 630 మిల్లీమీటర్ల (25 అంగుళాలు) రికార్డు స్థాయి వర్షపాతం నమోదైంది. వరదల కారణంగా రోడ్లు కొట్టుకుపోవడం, విద్యుత్ స్తంభాలు నేలకూలడం, వాహనాలు ఒకదానిపై ఒకటి పేరుకుపోవడం వంటి దృశ్యాలు కనిపిస్తున్నాయి. అనేక ప్రాంతాల్లో విద్యుత్, నీటి సరఫరా, కమ్యూనికేషన్ వ్యవస్థలు పూర్తిగా స్తంభించాయి.
ఒకప్పుడు మార్కెట్లు, స్ట్రీట్ ఫుడ్‌తో పర్యాటకులను ఆకర్షించే హ్యాట్ యాయ్ నగరం ఇప్పుడు పూర్తిగా బురదమయంగా మారింది. ఇళ్లు, వ్యాపార సముదాయాల్లో పేరుకుపోయిన బురదను, శిథిలాలను తొలగించేందుకు స్థానికులు శ్రమిస్తున్నారు.

# ఏది నిజం.. అబద్ధం.. గందరగోళంగా మావోయిస్టుల లేఖలు

- మొదటి పేజి తరువాయి

పరంపర కొనసాగుతోంది. మావోయిస్టు పార్టీ అధికార ప్రతినిధి అభయ్, జగన్, వికల్ప్ పేర్లతో ఈ లేఖలు వస్తున్నాయి. సెప్టెంబర్ లో కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి అభయ్ పేరుతో ఒక లేఖ బయటికి వచ్చింది. సాయుధ పోరాటాన్ని విరమించడానికి సిద్ధంగా ఉందని ఆ లేఖలో పేర్కొన్నారు. దీనిని మరో అధికార ప్రతినిధి జగన్ ఖండించారు. "అభయ్ లేఖలోని అంశాలు పార్టీ అంగీకారంతో వెలువడినవి కావు. అది ఆయన వ్యక్తిగతంగా చేసిన ప్రకటన మాత్రమే. పార్టీ విధానం ప్రకారం, ఈ తరహా కీలక ప్రకటనలు అధికారిక చర్చల తర్వాత మాత్రమే వెలువడాలి. ఆయుధ విరమణపై పార్టీగా ఇంకా ఎలాంటి నిర్ణయమూ తీసుకోలేదు" అని చేశారు. ఈ లేఖ వచ్చిన నెల రోజుల తర్వాత పార్టీకేంద్ర కమిటీ సభ్యుడు మల్లోజుల వేణుగోపాల్ రావు, ఆశన్న లొంగిపోయారు. మల్లోజుల వేణుగోపాల్ రావు 22 పేజీల సుదీర్ఘ లేఖ రాశారు. జగన్ లేఖను తప్పు పట్టారు. పార్టీ పంథానే తప్పన్నారు. తాము ఎందుకు లొంగిపోతోబోతున్నామో అందులో వివరించారు. తర్వాత మహారాష్ట్ర సీఎం ఎదుట లొంగిపోయారు. ఆ తర్వాత తక్కళ్ల పల్లి వాసుదేవరావు అలియాస్ ఆశన్న కూడా ఛత్తీస్ గఢ్ డీజీపీ ఎదుట లొంగిపోయారు.

**నిర్బంధం వేళ.. విభేదాలు**

నూతన ప్రజాస్వామిక విప్లవం పేరిట అడవి బాట పట్టిన అన్నల్లో విభేదాలు వచ్చాయా..? క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచిన మావోయిస్టు పార్టీ ప్రాభవం కోల్పోతున్నదా..? సమర్థ నాయకత్వం లేమితో ఎక్కడికక్కడ అభిప్రాయ బేధాలు వస్తున్నాయా..? అన్నది హాట్ టాపిక్ గా మారింది. వరుసగా జరిగిన ఎన్ కౌంటర్లలలో మావోయిస్టు పార్టీ కేంద్ర స్థాయి నాయకులతో పాటు కేంద్రకమిటి కార్యదర్శి మృతి చెందారు. ఎన్ కౌంటర్లలో కేంద్ర కమిటీ సభ్యులు ఉదయ్ అలియాస్ గాజర్ల రవి, మోడెం బాలకృష్ణ, పరేవశ సోరెన్ కూడా మృతి చెందారు. రాష్ట్ర కమిటీ సభ్యులు గౌతమ్, భాస్కర్, అరుణ, జగన్ అలియాస్ పండన్న, పండు అలియాస్ చంద్రహాస్ వంటివారు కూడా కన్నుమూశారు. మావోయిస్టు పార్టీ కీలక నేత మాడ్వి హిడ్మా, ఆయన సతీమణి రాజే తో పాలు కీలక నేతలు నేలకొరగడం, నిర్బంధం ఆ పార్టీ నేతలను ఉక్కిరి బిక్కిరి చేస్తోంది. ఆయుధం వదలడలా.. ఆయువు కాపాడుకోవడమా..? అనేది మావోయిస్టులకు పెను సవాలుగా మారింది.

**పోలీసుల అదుపులో దేవ్ జీ?**

మావోయిస్టు పార్టీ నూతన సారథి తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్ జీ పోలీసుల అదుపులో ఉన్నట్టు ప్రచారం జరుగుతోంది. ఇటీవలే ఏపీసీఎల్సీ నేతలు ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో మ్యాండమస్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ నెల 18న హిడ్మా ఎన్ కౌంటర్ రోజున దేవ్ జీ, మల్లా రాజిరెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారని పిటిషన్ లో పేర్కొన్నారు. తమ దేవ్ జీ తమ అదుపులో లేరని పోలీసులు హైకోర్టుకు తెలిపారు. అయితే ఆయన పోలీసుల అదుపులోనే ఉన్నారని, ఏపీలో అదుపులోకి తీసుకున్నారని పౌరహక్కుల నేతలు చెబుతున్నారు. ఆయన లొంగుబాటుకు ఏర్పాట్లు చేస్తున్నారనే వాదన కూడా బలంగానే వినిపిస్తోంది.

**మల్లా రాజిరెడ్డి చనిపోయారా..?**

మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు మల్లా రాజిరెడ్డి అలియాస్ సాయన్న, అలియాస్ మీసాల సత్తెన్న చనిపోయారంటూ ప్రచారం జరుగుతోంది. యాభై సంవత్సరాలుగా అజ్ఞాతంలో ఉన్న ఆయన అనారోగ్యంతో కన్నుమూశారని కథనాలు వస్తున్నాయి. దీనిపై పోలీసులు ధ్రువీకరించడం లేదు

## పంచాయతీ ఎన్నికలపై స్టే ఇవ్వలేం

- మొదటి పేజి తరువాయి

ప్రస్తుత దశలో ఎన్నికల ప్రక్రియలో జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు కలిపి రిజర్వేషన్లు 50 శాతం మించరాదని నిర్దేశిస్తూ ప్రభుత్వం నవంబర్ 22న జీవో 46ను జారీ చేసింది. అయితే, ఈ జీవో చట్టవిరుద్ధంగా ఉందని, దీని ఆధారంగా ఎన్నికలు నిర్వహించకుండా నిలిపివేయాలని కోరుతూ పలు వెనుకబడిన కుల సంఘాలు హైకోర్టును ఆశ్రయించాయి. విచారణ సందర్భంగా, ఎన్నికల నోటిఫికేషన్ విడుదలయ్యాక కోర్టులు జోక్యం చేసుకోలేవని ఎన్నికల సంఘం తరఫు న్యాయవాది చేసిన వాదనతో ధర్మాసనం ఏకీభవించింది. సబ్–కేటగిరీ రిజర్వేషన్లు లేవనే కారణంతో ఎన్నికలను ఆపాలని కోరుతున్నారా? అని పిటిషనర్లను ప్రశ్నించింది. ఇరు పక్షాల వాదనలు విన్న న్యాయస్థానం, ఈ వ్యవహారంపై ఆరు వారాల్లోగా కౌంటర్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేస్తూ విచారణను వాయిదా వేసింది.

## భారత్‌కు వస్తున్న పుతిన్... పర్యటన తేదీలు ఖరారు

- మొదటి పేజి తరువాయి

వ్యూహాత్మక భాగస్వామ్యం, వాణిజ్యం సహా పలు కీలక అంశాలపై ఈ సమావేశంలో చర్చిస్తారు. ఈ సదస్సు రెండు దేశాల మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేస్తుందని విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది. పర్యటన సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము.. రష్యా అధ్యక్షుడు పుతిన్ గౌరవార్థం ప్రత్యేక విందును ఏర్పాటు చేయనున్నారు. ఈ విందుకు ప్రధాని మోదీ, పలువురు కేంద్ర మంత్రులు కూడా హాజరవుతారు. ఈ శిఖరాగ్ర సమావేశం ద్వారా ఇరు దేశాల మధ్య సహకారానికి స్పష్టమైన దిశానిర్దేశం లభిస్తుందని, ఇది ఉభయ దేశాల పురోగతికి ప్రయోజనం చేకూరుస్తుందని భావిస్తున్నారు.

## త్వరలోనే వెనెజూలా భూభాగంపై దాడి చేస్తాం

- మొదటి పేజి తరువాయి

అందుకే నేరుగా ఆ దేశంలోనే చర్యలు తీసుకోక తప్పవని హెచ్చరించారు.
ఇప్పటికే అమెరికా కరేబియన్ సముద్రంలో భారీ స్థాయిలో యుద్ధ నౌకలు, జలాంతర్గాములు, ఫైటర్ జెట్‌లతో సైనిక బలగాలను మోహరించింది. ఈ దాడుల్లో సుమారు 80 మందికి పైగా ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తోంది. తాజా ట్రంప్ ప్రకటనతో ఏ క్షణంలోనైనా అమెరికా దళాలు వెనెజూలాలోకి ప్రవేశించవచ్చని అంతర్జాతీయ నిపుణులు అంచనా వేస్తున్నారు. వెనెజూలా ముఠాలు అమెరికాను డ్రగ్స్‌తో ముంచెత్తుతున్నాయని ట్రంప్ చాలాకాలంగా ఆరోపిస్తున్నారు. ఈ ముఠాలకు వెనెజూలా అధ్యక్షుడు నికోలస్ మదురోతో సంబంధాలున్నాయని ట్రంప్ ప్రభుత్వం తీవ్రంగా ఆరోపిస్తోంది. మదురో ప్రభుత్వాన్ని తాము గుర్తించడం లేదని శ్వేతసౌధం ఇప్పటికే ప్రకటించింది. మదురో సర్కార్ రోజులు లెక్కపెట్టుకోవాలని ట్రంప్ ఇటీవల సోషల్ మీడియాలో హెచ్చరించిన విషయం తెలిసిందే. మరోవైపు, డ్రగ్స్ నిర్మూలన అనేది కేవలం ఒక సాకు మాత్రమేనని, వెనెజూలాలోని అపారమైన చమురు నిల్వలను చేజిక్కించుకోవడానికే అమెరికా ఈ చర్యలకు పాల్పడుతోందని విమర్శలు వస్తున్నాయి.

## కేసీఆర్ దీక్ష ఓ నాటకం.. సోనియా వల్లే తెలంగాణ వచ్చింది

- మొదటి పేజి తరువాయి

ఉద్యమ సమయంలో కేసీఆర్ దీక్ష ఎలా చేశాడు.. అప్పుడు ఏం జరిగిందో అందరికి తెలుసన్నారు.
కేసీఆర్ దీక్ష ఓ నాటకమని.. కేవలం 3 రోజులకే దీక్ష విరమించి పలాయనం చిత్తగించారని ఎద్దేవా చేశారు. దీక్ష మధ్యలోనే విరమిస్తే విద్యార్థి సంఘాలు వ్యతిరేకించాయని అన్నారు. కేవలం కేసీఆర్ దీక్ష వల్లే తెలంగాణ రాలేదని.. కాంగ్రెస్, సోనియా గాంధీ వల్ల ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర కల సాకారమైందని పేర్కొన్నారు. పొట్టి శ్రీరాములు చేసిన దీక్షకు.. కేసీఆర్ చేసినా దీక్షకు అసలు పొంతనే లేదన్నారు. ఉద్యమంలో ఎవరి బిడ్డలు చనిపోయారో అందరికీ తెలుసని.. మరీ కేసీఆర్ కుటుంబంలో, బంధువుల్లో ఎవరైనా చనిపోయారా అని ప్రశ్నించారు.
ఆనాడు కిరోసిన్ పోసుకున్న కిరోసిన్ పోసుకున్న హరీష్ రావుకు అగ్గిపెట్టె ఎందుకు దొరకలేదో అని ఎద్దేవా చేశారు. ఉద్యమంలో పాల్గొన్న పేదలు, విద్యార్థులు, ఎస్సీలు, ఎస్టీలు ఆత్మార్పాణం చేసుకున్నారని.. వాళ్ల త్యాగాల వల్లే తెలంగాణ వచ్చిందని స్పష్టం చేశారు. పేదల త్యాగాల వల్ల వచ్చిన తెలంగాణను పదేళ్లు కేసీఆర్ కుటుంబం దోచుకుందని ఆరోపించారు. సోనియా గాంధీ దయ లేకపోతే తెలంగాణ వచ్చేది కాదని.. తెలంగాణ రాకుంటే కేసీఆర్ సీఎం అయ్యేవారు కాదని అన్నారు.

## ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన శ్రీరాముడి విగ్రహాన్ని ఆవిష్కరించిన ప్రధాని మోదీ

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం దక్షిణ గోవాలో పర్యటించి ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన శ్రీరాముడి విగ్రహాన్ని ఆవిష్కరించారు. పార్తగాలిలోని శ్రీ సంస్థాన్ గోకర్ణ జీవోత్తమ్ మఠంలో ఏర్పాటు చేసిన 77 అడుగుల ఈ భారీ కంచు విగ్రహాన్ని ఆయన జాతికి అంకితం చేశారు. విగ్రహావిష్కరణ అనంతరం ప్రధాని మఠంలోని ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో, వేద మంత్రోచ్ఛారణల మధ్య జరిగింది. గుజరాత్‌లోని 'స్టాచ్యూ ఆఫ్ యూనిటీ' (ఐక్యతా విగ్రహం) రూపశిల్పి రామ్ సుతార్ ఈ శ్రీరాముడి విగ్రహాన్ని అత్యద్భుతంగా తీర్చిదిద్దారు. ఎంతో ఘన చరిత్ర కలిగిన గోకర్ణ జీవోత్తమ్ మఠం భారతదేశంలోని పురాతన మఠాల్లో ఒకటిగా గుర్తింపు పొందింది. ఆధ్యాత్మిక, సాంస్కృతిక, సామాజిక సేవలో ఈ మఠం పాత్ర ఎనలేనిది. ముఖ్యంగా సారస్వత బ్రాహ్మణ సమాజంలో ఈ మఠానికి విశిష్ట స్థానం ఉంది. మఠం స్థాపించి 550 ఏళ్లు పూర్తయిన సందర్భంగా నవంబర్ 27 నుంచి డిసెంబర్ 7 వరకు ప్రత్యేక ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. 370 ఏళ్ల క్రితం గోవాలోని కనకోనా ప్రాంతంలోని పార్తగాలి గ్రామంలో ఈ మఠ ప్రాంగణాన్ని నిర్మించారు. ఉత్సవాల సందర్భంగా ప్రతిరోజూ 7,000 నుంచి 10,000 మంది భక్తులు వస్తారని నిర్వాహకులు అంచనా వేస్తున్నారు. గోవా పర్యటనకు ముందు, ప్రధాని మోదీ కర్ణాటకలోని ఉడిపిలో పర్యటించారు. ఉడిపి శ్రీకృష్ణ మఠంలో నిర్వహించిన 'లక్ష కంఠ గీతా పారాయణం' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. లక్ష మంది విద్యార్థులు, పండితులు, సన్యాసులు, సాధారణ పౌరులతో కలిసి భగవద్గీత శ్లోకాలను పఠించారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణ గర్భగుడి ఎదుట నిర్మించిన సువర్ణ తీర్థ మంటపాన్ని ప్రారంభించారు. అలాగే, కనకదాసు శ్రీకృష్ణుడిని దర్శించుకున్న పవిత్ర కిటికీ 'కనకన కిండి'కి బంగారు కవచాన్ని (కనక కవచం) సమర్పించారు.

## సీఎం పర్యటన ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలి.

● జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),నవంబర్ 28,** డిసెంబర్ 2న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి విచ్చేయనున్న నేపథ్యంలో పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లన్నీ శుక్రవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సమగ్రంగా పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.

ఈ పరిశీలనలో భాగంగా కలెక్టర్ విశ్వ విద్యాలయంలో ని అన్ని విభాగాలను సంబంధిత శాఖల ఇంజనీరింగ్, రోడ్లు–భవనాలు, విద్యుత్, పోలీస్ శాఖ, మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటనలో చేపట్టాల్సిన ఏర్పాట్లు, పనుల పురోగతి, భద్రతా చర్యలు, నిర్వహణ వంటి అంశాలపై అధికారుల నుండి వివరణలు కోరారు.

శిలాఫలకం ఏర్పాటు, ఆవరణ అభివృద్ధి, అంతర్గత రోడ్ల మరమ్మత్తులు, సందర్శకుల కోసం ఏర్పాటు చేయాల్సిన మార్గదర్శక బోర్డులు, పార్కింగ్ స్థలాలు, స్టేజీ నిర్మాణం, విద్యుత్ సౌకర్యాల తనిఖీ వంటి అంశాలను స్వయంగా పరిశీలించిన కలెక్టర్, లోటుపాట్లు ఏవైనా ఉన్న వెంటనే సరిదిద్దాలని అధికారులకు ఆదేశించారు.

కలెక్టర్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి పర్యటన అత్యంత ప్రాధాన్యత కలిగినది అని, అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి, పనులను వేగవంతంగా పూర్తి చేయాలి.

విశ్వవిద్యాలయం సుందరీకరణలో భాగంగా మొక్కలు నాటడం, ప్రాంగణ పరిశుభ్రత, తాగునీటి సౌకర్యాలు, శానిటేషన్ ఏర్పాట్లు పూర్తి చేసి, ముఖ్యమంత్రి పర్యటన నాటికి ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా చూడాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు.

పర్యటన రూట్‌మ్యాప్ తుది రూపు, ట్రాఫిక్ సర్దుబాట్లు, అగ్నిమాపక చర్యలు, వైద్య బృందాల నియామకం, వీఐపి ప్రోటోకాల్ అమలు, వంటి అంశాలపై కూడా కలెక్టర్ ప్రత్యేక సూచనలు చేశారు.

ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ప్రిన్సిపల్ డాక్టర్ జగన్మోహన్ రాజు, మున్సిపల్ కమిషనర్ సుజాత, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ముక్కోటి ఏకాదశి ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),నవంబర్ 28,** భద్రాద్రి శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో డిసెంబర్ 29న నిర్వహించు తెప్పోత్సవం, 30న నిర్వహించనున్న ముక్కోటి ఏకాదశి సందర్భంగా భారీగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్న నేపథ్యం లో, సంబంధిత ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ శుక్రవారం ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఉత్తర ద్వారం, కళ్యాణ మండపం, అధ్యయన వేదిక, క్యూ లైన్‌లు, భక్తుల కోసం సెక్టార్ వైజ్ ఏర్పాట్లు వంటి అంశాలపై దేవస్థానం అధికారులతో సమగ్ర సమీక్ష నిర్వహించారు.

మిథిలా స్టేడియం ఉత్తర ద్వారం ప్రాంతంలో క్యూ లైన్‌ల ఏర్పాటు, భక్తుల ప్రవేశ%–%నిష్క్రమణ మార్గాలు, భద్రతా బలగాల మోహరింపు, త్రాగునీరు, వైద్య సేవలు, శానిటేషన్, మొబైల్ టాయిలెట్స్ వంటి మౌలిక సదుపాయాలను కలెక్టర్ వ్యక్తిగతంగా పరిశీలించి అవసరమైన మార్గదర్శకాలు ఇచ్చారు. భక్తులకు ఎటువంటి అంతరాయం కలగకుండా ప్రతి విభాగం సమన్వయంతో పనిచేయాలని ఆయన ఆదేశించారు.

కలెక్టర్ మాట్లాడుతూ, ముక్కోటి ఏకాదశి సందర్భంగా లక్షలాది మంది భక్తులు భద్రాచలానికి చేరుకునే అవకాశం ఉన్నందున ఏర్పాట్లు పూర్తిస్థాయిలో, నిర్లక్ష్యం లేకుండా చేయాలని సూచించారు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రత్యేక రెస్క్యూ టీమ్‌లను సిద్ధంగా ఉంచాలని, వైద్య విభాగం 24 గంటలు అంబులెన్స్‌లు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు.

ఉత్తర ద్వారం వద్ద బారికేడింగ్, క్యూ లైన్ కవర్లు, లైటింగ్, సీసీ కెమెరాలు, సమాచార ప్యానెల్స్ ఏర్పాటు వంటి పనుల పురోగతిని ఇంజినీరింగ్ విభాగం అధికారులు కలెక్టర్‌కు వివరించారు. భద్రతా పరంగా పోలీసు విభాగం, దేవస్థానం విజిలెన్స్, శానిటరీ సిబ్బంది అన్ని విభాగాలు పరస్పర సహకారంతో పని చేయాలని ఆయన సూచించారు.

భక్తులకు సులభ దర్శనం అందించడం ప్రధానం కావడంతో రెస్టింగ్ పాయింట్లు, మెడికల్ క్యాంపులు వంటి ఏర్పాట్లలో ఎలాంటి నిర్లక్ష్యం జరగకూడదని కలెక్టర్ హెచ్చరించారు. భక్తుల రద్దీ అధికంగా ఉండే సమయాల్లో అదనపు వాలంటీర్లు, సిబ్బంది మోహరించాలని సూచించారు.

దేవస్థానం పరిసరాల్లో స్వచ్ఛత, ట్రాఫిక్ నిర్వహణ, పార్కింగ్ ఏర్పాట్లు కూడా కీలకమని పేర్కొంటూ, పంచాయతీ శాఖతో దేవస్థానం అధికారులు సమన్వయం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రతి విభాగం రోజువారీ పురోగతి నివేదికను సమర్పించి, నిర్ణీత గడువులో అన్ని పనులు పూర్తిచేయాలని ఆయన ఆదేశించారు.

ఎటువంటి విభాగం నిర్లక్ష్యం చూపకూడదని హెచ్చరిస్తూ, భక్తుల సౌకర్యం దృష్టిలో ఉంచుకుని మొత్తం ఏర్పాట్లను అత్యుత్తమంగా పూర్తి చేయాలని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ స్పష్టం చేశారు.

ఈ పరిశీలన కార్యక్రమంలో దేవస్థానం ఈవో కె. దామోదర్ రావు, ఇంజినీరింగ్ విభాగం ఈఈ వి. రవీంద్రనాథ్, ఏఈఓలు శ్రవణ్ కుమార్, భవానీ, రామకృష్ణారావు తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కడియం శ్రీహరి నీది నోరా లేక మోర



### మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య

**సి కె న్యూస్ నవంబర్ 28 శుక్రవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్** స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే తాటికొండరాజయ్య విలేకరుల సమావేశం.రాజయ్య విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తన విచక్షణను కోల్పోయి నోటికి వచ్చినట్లు మాట్లాడడం సరైన పదజాలం కాదు శ్రీహరి నోరు తెరిస్తే పచ్చి అబద్ధాలు నీది నోర మోర , ఏది వస్తే అలా మాట్లాడడం.తస్మాత్ జాగ్రత్త నీ నాలుక కోసేస్తా, మా యూత్ ఐకాన్ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇంటర్నేషనల్ లీడర్ తన మీద ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం, తన గురించి యావత్ ప్రపంచం మెచ్చుకుంటుంది.తెలంగాణను నలుమూలలకు చాటిన ముఖ్య నాయకుడు, తండ్రికి తగ్గ తనయుడు, కేటీఆర్ పై ఆరోపణలు చేయడం తగదు కేటీఆర్ తో నీవు ఎంతో లబ్ధి పొందినావు, డిప్యూటీ సీఎం గా కూడా నిన్ను గౌరవించారు, నీ సొంత గృహానికి ధన సహాయము అతని వద్ద తీసుకున్నావు, ఆ సహాయం చేసిన వ్యక్తి కేటీఆర్ 2018 ఎలక్షన్ ఫండ్ రాజయ్యకు ఇవ్వాలని కేటీఆర్ ఆలోచన వస్తే నాకే అందులో నుండి సగం ఫండ్ ఇవ్వాలి అని లాక్కున్న అవకాశవాదివి, కేటీఆర్ ను అనే నైతిక హక్కు నీకు లేదు భారతదేశంలో ఎక్కడ ఇంటిలెక్చువల్ మీటింగు ఉన్న ఆ ప్రోగ్రాం లో పాల్గొని భారతదేశంలోనే కాదు అంతర్జాతీయ స్థాయిల్లో అతనికి మంచి గుర్తింపు ఉంది.కేటీఆర్ పై మాట్లాడే స్థాయి నీది కాదు, కేసీఆర్ తెలంగాణ కారణజన్ముడు, తెలంగాణ జాతిపిత, తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ చచ్చుడో తెలంగాణ వచ్చుడో, అన్న మహా నాయకుడు, తెలంగాణ కోసం సకలజనుల సమ్మె చేసి సావు నోట్లో తలపెట్టి తెలంగాణ రాష్ట్రం సాధించిన ఉద్యమ కారుడై తెలంగాణ రాష్ట్రంనకు ప్రథమ ముఖ్యమంత్రి కేసీఆర్.భారతదేశంలో తెలంగాణ రాష్ట్రంను తీర్చిదిద్దిన మహానేత కేసిఆర్, బి ఆర్ఎస్ పార్టీ మూడు ముక్కలైతది అనే నైతిక హక్కు నీకు లేదు, బిఆర్ఎస్ పార్టీ టిక్కెట్ మీద గెలిచి, బీఆర్ఎస్ కు వెన్నుపోటు పొడిచిన నీచమైన వాడవు నీవు, నీకు సవాల్ విసురుతున్న, నా సవాలను స్వీకరించి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి ప్రజల్లోనికి రా నువ్వా నేనా తెలుసుకుందాం నీవు ప్రెస్ మీట్ పెట్టి అసత్య ఆరోపణలు చేసినావ్ నీవు తక్షణమే బిఆర్ఎస్ పార్టీ కేసీఆర్ కు, కేటీఆర్ కు క్షమాపణలు చెప్పాలి ,కాదంటే బి ఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు చూస్తూ ఊరుకోరని నీకు తగిన గుణపాఠం చెబుతారు. అధికార ప్రభుత్వంలో ఎమ్మెల్యేగా ఉంటూ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన పథకాలను ప్రతి ఇంటికి చేరేలా మాటలు నిలబెట్టుకోవాలని డిమాండ్ చేస్తున్నాను. అన్నారు.

## మోడల్ ఫామ్ డెమో హౌస్ రైతులకు మార్గదర్శకంగా మారాలి.



● జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్...

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 28,** బూర్గంపాడు మండలం మొరంపల్లి బంజర గ్రామపంచాయతీలో వ్యవసాయ ఆధారిత బహుముఖ ఆదాయ వనరులను గ్రామస్థులకు చేరువ చేయడం లక్ష్యంగా రూపొందించిన మోడల్ ఫామ్ డెమో హౌస్ ను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ శుక్రవారం సందర్శించారు. సందర్శించారు. గ్రామీణాభివృద్ధి, ఉపాధి అవకాశాల విస్తరణ, సేంద్రియ వ్యవసాయ ప్రోత్సాహంపై దృష్టి సారించి రూపొందించిన ఈ మోడల్ ఫార్మ్ జిల్లా స్థాయిలో ఒక ఆదర్శ ప్రదర్శనగా నిలుస్తోందన్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నిరుపయోగంగా ఉన్న భూములను సక్రమ ప్రణాళికతో వినియోగిస్తే గ్రామీణ కుటుంబాలకు స్థిరమైన ఆదాయ వనరులు సృష్టించడం సాధ్యమవుతుందని అన్నారు. మొరంపల్లి బంజార గ్రామంలో 15 గుంటల నిరుపయోగ భూమిని ఉపయోగించి కూరగాయల సాగు, బంతిపూల పెంపకం, చేపల పెంపకం, కౌజు పిట్టల పెంపకం వంటి పలు విభాగాలను సమగ్ర ప్రదర్శన రూపంలో ఏర్పాటు చేయడం అభినందనీయం అని అన్నారు. గ్రామీణ స్థాయిలో రైతులు, మహిళా సంఘాలు, యువతకు ప్రత్యక్ష అవగాహన కలిగించడానికి ఈ మోడల్ ఫామ్ ఉపయుక్తంగా ఉండాలని తెలిపారు.

కౌజు పిట్టలు మరియు చేపల పెంపకం కొరకు జిల్లా కలెక్టర్ అందించిన నమూనా ఆధారంగా ప్రత్యేక షెడ్‌ను నిర్మించడం పూర్తయ్యిందని అధికారులు కలెక్టర్‌కు వివరించారు. షెడ్లు నీడ, గాలి ప్రసరణ, శుభ్రత, నిర్వహణ సౌకర్యాలను ప్రతిబింబిస్తూ రూపొందించబడినట్లు తెలిపారు. ఈ మోడల్‌ను ఆధారంగా తీసుకుని ఇతర గ్రామాల్లో కూడా ఇలాంటి విభాగాలను అభివృద్ధి చేయడానికి కలెక్టర్ సూచనలు ఇచ్చారు.

ప్రస్తుతం ఈ మోడల్ ఫార్మ్ నిర్వహణను స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో కొనసాగిస్తున్నారు. సి సి లీలావతి, వివో ఏ భారతీ సమన్వయంతో ఏపీఎం హేమంత్ పర్యవేక్షణలో రోజువారీ పనులు జరుగుతున్నాయి. స్థానిక మహిళా సంఘాల ఆద్వర్యంలో ఈ యూనిట్ శ్రమతో కూడిన ఆదాయ వనరు మోడల్‌గా ఎదుగుతుందని అధికారులు తెలిపారు.

పందిరి విధానంలో పూర్తిగా సేంద్రియ ఎరువులతో సాగు చేయడం ద్వారా ఆరోగ్యకరమైన పంట ఉత్పత్తికి ప్రాధాన్యత ఇస్తున్నారు. ప్రస్తుతం సొరకాయ, బీరకాయ, కీరదోస పంటలు కోత దశకు చేరుకున్నాయి. అలాగే కాకరకాయ, టమాటా, బంతిపూలు పూత దశలో ఉన్నాయని అధికారులు వివరించారు. నీటి వినియోగం, నేల సారాన్ని పెంచే పద్ధతులు, సేంద్రియ ఎరువుల తయారీ, పురుగుమందుల ప్రత్యామ్నాయ విధానాలపై కూడా మోడల్ ఫార్మ్‌లో ప్రత్యేకంగా ప్రదర్శనలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

జిల్లాలో ఇలాంటి మోడల్ ఫార్మ్‌లు పెరిగితే రైతులు తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆదాయం పొందే అవకాశాలు అధికమవుతాయని, సేంద్రీయ వ్యవసాయానికి ప్రోత్సాహం లభిస్తుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. మోడల్ ఫార్మ్‌ను శిక్షణ కేంద్రంగా వినియోగించి రైతులకు, మహిళా సంఘాలకు, యువతకు ప్రత్యక్ష శిక్షణ కార్యక్రమాలు నిర్వహించేలా వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో, వ్యవసాయ శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

## దుమ్ముగూడెం, చర్ల మండలాల్లో నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన సాధారణ పరిశీలకుడు సర్వేశ్వర్ రెడ్డి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),నవంబర్ 28,** జిల్లా గ్రామ పంచాయతీ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టింది. ఈ క్రమంలో, దుమ్ముగూడెం మండలం పర్వతాల, పెద్దనల్లబల్లి, ప్రగలపల్లి గ్రామ పంచాయతీలు, చెర్ల మండలం దేవరపల్లి, ఆర్.కొత్తగూడెం, పెద్దమిడసలేరు గ్రామ పంచాయతీ ల్లో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలను సాధారణ ఎన్నికల పరిశీలకులు సర్వేశ్వర్ రెడ్డి శుక్రవారం పరిశీలించారు.

పరిశీలనలో ప్రతి కేంద్రంలో అభ్యర్థుల సౌకర్యాలు, కేంద్ర పరిసరాల శుభ్రత, ధృవపత్రాల సమర్పణ విధానం, సిబ్బంది సమర్థత, వరుసల ఏర్పాట్లు తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా, సర్వేశ్వర్ రెడ్డి, గ్రామ పంచాయతీ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధతో తమ విధులు నిర్వహించాలన్నారు.

అభ్యర్థులు తమ దాఖలాలను నియమావళి ప్రకారం సమర్పించడం, కేంద్ర సిబ్బంది ప్రతి దశలో సమర్థంగా విధులు నిర్వర్తించడం ద్వారా, జిల్లా మొత్తం నామినేషన్ ప్రక్రియ సక్రమంగా, సమస్యలు లేకుండా సాగుతుందని పరిశీలకులు అన్నారు.

ఈ పరిశీలనలో సంబంధిత మండలాల ఎంపీడీవో లు తాసిల్దారులు తదితరులు పాల్గొన్నారు.

# చర్ల ఆసుపత్రి సేవలు అభినందనీయం

● ఏజెన్సీ ప్రాంతాల్లో టీవీవీపీ ఆసుపత్రులలో అద్భుతమైన సేవలు
● జిల్లా ఆసుపత్రుల సేవలకు రాష్ట్ర స్థాయిలో గుర్తింపు
● హెల్త్ సెక్రటరీ ఆదేశాల మేరకు జిల్లాకి వచ్చి ప్రత్యేకంగా అభినందించిన టీవీవీపీ కమీషనర్ అజయ్ కుమార్



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 28,** ఏజెన్సీ ప్రాంతమైనప్పటికీ భద్రాద్రి జిల్లా లో ని టీవీవీపీ ఆసుపత్రులలో అద్భుతమైన సేవలు అందుతున్నాయని , జిల్లా కలెక్టర్ ప్రోత్సాహం తో డి సి హెచ్ ఎస్ డాక్టర్ రవి బాబు ,వివిధ ఆసుపత్రి సూపరింటెండెంట్ లు వారి సిబ్బంది చాలా కష్టపడి పనిచేస్తూ జిల్లా కి రాష్ట్ర స్థాయిలో గొప్ప పేరు తెస్తున్నారని, ఇతర జిల్లాలకు ఆదర్శంగా నిలుస్తున్నారని టీవీవీపీ కమీషనర్ డాక్టర్ అజయ కుమార్ తెలిపారు. ఇటీవల చర్ల ఆసుపత్రి లో రెండు కిష్టమైన రోగులకు ఎంతో నేర్పుగా వైద్యం అందించి కోన ఊపిరి తో ఉన్న నెలలు నిండని కవల పిల్లలు ఉన్న గర్భిణి ని నార్మల్ డెలివరీ చేసి తల్లి తో పాటు 1.1 కెజి బరువుతో పుట్టిన ఇద్దరు ఆడ శిశువులను కాపాడి అలాగే కిడ్నీ,కాలేయం, ఊపిరి తిత్తులు సరిగా పనిచేయక నలభై వేల తెల్ల రక్త కణాలు ఉండి కోన ఊపిరి తో ఉన్న ఒక డెబ్బై ఏళ్ల వృద్ధుడిని నాణ్యమైన వైద్యం అందించి కాపాడిన విషయం పలు జాతీయ వార్త పత్రికల్లో వచ్చిన సందర్భం లో మారుమూల ప్రాంతాల్లో సైతం అందుతున్న మెరుగైన వైద్య సదుపాయాలపై సంతృప్తి వ్యక్తం చేసిన ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి డాక్టర్ క్రిస్టినా చొంగ్తు చర్ల సిబ్బంది ని అభినందిస్తూ తన సందేశం తెలపవాల్సినదిగా ఆదేశించగా టీవీవీపీ కమీషనర్ డాక్టర్ అజయ్ కుమార్ ప్రత్యేకంగా భద్రాద్రి జిల్లా చేరుకుని జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల్లో మెరుగైన సేవలకు కారణమైన వైద్య సిబ్బందిని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ తో కలిసి పాల్వంచ లో గురువారం రాత్రి జరిగిన అభినందన కార్యక్రమంలో జ్ఞాపికలు అందజేసి హర్షం వ్యక్తంచేశారు .జిల్లాలో చర్ల తో పాటు మణుగూరు , అశ్వారావుపేట, ఎల్లందు , భద్రాచలం ఆసుపత్రుల్లో సైతం అద్భుతమైన వైద్య సేవలు అందుతున్నాయని డెలివరీ సంఖ్య బాగా పెరిగిందని, స్పెషలిస్ట్ వైద్యుల సేవలు జిల్లా నలుమూలల అందుబాటులో ఉండడం ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని ఆయన తెలిపారు. ఇటీవల వచ్చిన కేంద్ర బృదం సైతం ఇదే అభిప్రాయం వ్యక్తంచేసిందని చెప్పారు.ఏ జిల్లాలో ఈ స్థాయిలో సేవలు లేవని ఆ ఘనత భద్రాద్రి జిల్లాలో ఆసుపత్రులకే దక్కిందని అందుకు జిల్లా కలెక్టర్ అందిస్తున్న ప్రోత్సాహం, మద్దతు చాలా కీలకమని ఆయన వేదిక పై ఉన్న కలెక్టర్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చర్ల లాంటి ప్రాంతాల్లో అమోఘమైన వైద్య సేవలు అందిస్తున్న వైద్య సిబ్బందికి శుభాకాంక్షలు తెలుపుతూ ఇతర ప్రాంతాల్లో సైతం మంచి సేవలు అందిస్తున్న రని తనికి ప్రజల నుండి ప్రజాప్రతినిధుల నుండి గొప్ప ఫీడబాక్ ఉందని తెలిపారు. ఆసుపత్రుల అవసరాలకి నన్ను ఎప్పుడైనా సంప్రదించవచ్చని ఆయన సిబ్బందిని సూచించారు. ఇదే స్ఫూర్తితో మరింత మెరుగైన సేవలు ఏజెన్సీ ప్రజలకు అందించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమం లో టీవీవీపీ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్ ,జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ తో పాటు డి సి ఎచ్ ఎస్ డాక్టర్ రవి బాబు,జిల్లాలోని వివిధ ఆసుపత్రుల సూపరింటెండ్లు, వైద్యులు, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## 30 గంటల పెన్షనర్ దీక్షలో పాల్గొన్న మండల పెన్షనర్లు.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** మార్చి 20 24 తర్వాత రిటైర్మెంట్ అయిన వారి రిటైర్మెంట్ బెనిఫిట్స్ వెంటనే విడుదల చేయాలని కోరుతూ ఖమ్మం జిల్లా పి ఆర్ టి యు అనుబంధ పెన్షనర్ సంఘం ఇచ్చిన పిలుపుమేరకు మండల పెన్షనర్ సంఘం నుంచి పలువురు దీక్షలో పాల్గొన్నారు .కార్యక్రమంలో అంబటిశాంతయ్య ,యుగంధర్ కంచుమర్తి పుల్లయ్య, రామచంద్రరావు, సాగర్ నాగేంద్రబాబు, రఘు, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## జిందా మౌలాలి దర్గా పండుగ.





**సి కే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు నవంబరు 28.**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని మొగిలిపాక గ్రామంలో జిందా మౌలాలి దర్గా దగ్గర స్థానిక గ్రామానికి చెందిన క్రైస్తవ మతస్తులు కులస్తులు బంధువులు పాల్గొని దర్గాలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు మౌలానా ఫకీర్ మహమ్మద్ అజ్జు ఫౌండేషన్ తదితర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా జర్నలిస్ట్ రఘు జన్మదిన వేడుకలు

- టీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో రాఘవేందర్ గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు
- షాద్ నగర్ దేవి గ్రాండ్ హెూటల్లో వేడుకలకు హాజరైన జర్నలిస్టులు



**సి కే న్యూస్ షాద్ నగర్:నవంబర్ 28:**షాద్ నగర్ డివిజన్ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్ (రఘు) జన్మదిన వేడుకలు పట్టణంలోని హెూటల్ దేవి గ్రాండ్ లో ఘనంగా జరిగాయి. టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఖాజాపాషా కెపి, లక్కాకుల రమేష్ కుమార్ ఆధ్వర్యంలో జర్నలిస్టు రాఘవేందర్ గౌడ్ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. స్థానిక మీడియా ప్రతినిధులు పలువురు ఈ వేడుకలకు హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు. రాఘవేందర్ గౌడ్ కేక్ కట్ చేసి పూలమాలలతో శాలువాలతో తోటి జర్నలిస్టు ఘనంగా సత్కరించారు. జర్నలిస్టుల వృత్తిలో ఆనందాలను జర్నలిస్టుల మధ్య పంచుకోవడం ఐక్యతకు ప్రతీక అని భావించాలని పలువురు జర్నలిస్టులు తెలిపారు. మీడియా సమాజ హృదయ స్పందనలుగా పని చేస్తుందని, అలాంటి వృత్తిలో ఉన్నవారు పరస్పర సహకారం, పరిరక్షణ, అభిమానం చూపించుకునే సంస్కృతి పెంపొందించే బాధ్యత మనందరిది అని జర్నలిస్ట్ కెపి పేర్కొన్నారు. జర్నలిస్టులు మాత్రమే జర్నలిస్టుల శ్రమను అర్థం చేసుకొగలరు. మన బలం మన ఐక్యత అని ఖాజాపాషా అన్నారు. మరో సీనియర్ పాత్రికేయుడు లక్కాకుల రమేష్ కుమార్ మాట్లాడుతూ...మీడియా వృత్తి ఎక్కడైతే కష్టాలు ఎక్కువగా ఉంటాయో, అక్కడే సంఘబలం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. పీడనలు, ఒత్తిడులు ఎదురైనా, సత్యం కోసం పనిచేసే విలువను కాపాడుకునే ధైర్యం జర్నలిస్టులకు ఐక్యత నుంచే వస్తుందని ఆయన అన్నారు.యువ జర్నలిస్టులకు మార్గనిర్దేశం చేసే విధంగా, పెద్దలు ముందుండే సంస్కృతి కొనసాగాలని సూచించారు.
రాఘవేందర్ గౌడ్ మాట్లాడుతూ... తనపై చూపిన ప్రేమ, గౌరవం తాను ఎప్పటికీ మరవబోనని తెలిపారు. సంఘం అభివృద్ధి కోసం, స్థానిక జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కలిసి ముందుకు సాగుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు సీనియర్ జర్నలిస్ట ఖాజా పాషా (కెపి) , జిల్లా నాయకులు లక్కాకుల రమేష్, నర్సింహారెడ్డి, మన్సూర్ అలీ ఖాన్, శ్రీశైలం, ఎలక్ట్రానిక్ మీడియా డివిజన్ అద్యక్ష కార్యదర్శులు ఆంజనేయులు గౌడ్, సాయినాథ్ రెడ్డి, జర్నలిస్టులు రాకేష్, శ్రీనివాస్, ఖాజ సోహెల్, ఎస్.బి బాలు, భైరమోని మహేష్, జగన్, విష్ణు, మల్లేష్, రియాజ్, శ్రీనివాస్, శ్రీకాంత్, కృష్ణ, దిర్శినం శంకర్, ఆవుల రమేష్, సికే శేఖర్, బూర్గుల రమేష్, షకీల్, రామ్, ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

# సుపరిపాలన స్వపరిపాలన కోసమే స్థానిక సంస్థలో కూటమి ఏర్పాటు......!

- అభివృద్ధి పేరుతో అధికారులు చేసిన అవినీతిని బయటపెడతాం.
- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్.......
- బిఆర్ఎస్ హయంలోనే భద్రాచలం సమగ్ర అభివృద్ధి.....
- కూటమికి అవకాశం ఇస్తే అభివృద్ధికి నిజమైన నిర్వచనం చూపిస్తాం.
- మానే రామకృష్ణ బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి.
- ప్రజా సమస్యలపై పూర్తి అవగాహన ఉన్న అభ్యర్థులను పోటీలో నిలబెడుతున్నాం.
- జిడిపి పార్టీ కన్వీనర్ గుండి శరత్ బాబు.
- నిస్వార్థ అభ్యర్థులను గెలిపించి నిజాయితీ పాలనకు స్వాగతం పలకండి.
- ఎం. బి నర్సారెడ్డి సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 28,**భద్రాచలం గ్రామ పంచాయతీకి పాలకవర్గం లేక అధికారుల హయాములో అవినీతి రాజమేలుతుందని సుపరిపాలన స్వపరిపాలన అందించేందుకే సిపిఐ ఎం బిఆర్ఎస్ గద్వాన దండ కారుణ్య పార్టీ కూటమిగా ఏర్పడి స్థానిక సంస్థల బరిలో దిగుతున్నామని సిపిఐ ఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని చందర్రావు భవనంలో సిపిఐ ఎం భద్రాచలం పట్టణ కార్యదర్శి గద్దం స్వామి బిఆర్ఎస్ కన్వీనర్ ఆకోజి సునీల్ కుమార్ ల అధ్యక్షతన జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2018 నుండి నేటి వరకు గ్రామ పంచాయతీలో పాలకవర్గం లేకపోవడం వల్ల అధికారులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని పేదలు నివాసం ఉండే కాలనీలను గాలికి వదిలేసి సంపన్నుల ప్రాంతాల్లోనే అభివృద్ధి చేశారని ఆ అభివృద్ధిలో కూడా అనేక అవినీతి ఆరోపణలు వినిపిస్తున్నాయని అన్నారు. పట్టణంలో అనేక కాలనీలలో సైడ్ డ్రైనేజీ వ్యవస్థ లేక మురుగునీరు రోడ్లమీదకి చేరి దోమలు సైరవిహారం చేస్తున్నాయని ప్రజలు రోగాల బారిన పడుతున్న అధికారులు కన్నెత్తి కూడా చూడటం లేదని అన్నారు. స్థానిక సమస్యల పరిష్కారం కోసం నిజాయితీ నిస్వార్థ అభ్యర్థులను గెలిపించాల్సిన బాధ్యత భద్రాచలం ప్రజలపై ఉందని ఏజే రమేష్ స్పష్టం చేశారు. ఆదర్శవంతమైన పాలన అందించేందుకు కూటమి సమర్థవంతమైన అభ్యర్థులను నిలబెడుతుందని ఈనెల 11వ తారీఖున జరిగే స్థానిక సంస్థల ఎన్నికలలో కూటమి బలపరిచిన అభ్యర్థులను గెలిపించి గ్రామ స్వరాజానికి నాంది పలకాలని ఏజ రమేష్ పిలుపునిచ్చారు.
కూటమికి అవకాశం ఇస్తే నిజమైన అభివృద్ధికి నిర్వచనం చూపిస్తాం

### సర్పంచ్ అభ్యర్థి మానే రామకృష్ణ

భద్రాచలం పట్టణ అభివృద్ధి కేవలం బి ఆర్ ఎస్ పార్టీ హయంలో జరిగిందేనని రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో భద్రాచలానికి ఒరిగింది ఏమీ లేదని బి ఆర్ ఎస్ సర్పంచ్ అభ్యర్థి మానే రామకృష్ణ విమర్శించారు. పట్టణ వ్యాప్తంగా ప్రతి ఇంటికి మంచినీటి పంపులను అందించిన ఘనత బి.ఆర్ పార్టీకే దక్కుతుందని రామకృష్ణ అన్నారు. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో ఇసుక లారీల బీభత్సంతో పట్టణంలోని ప్రధాన రహదారి ధ్వంసం అయిపోయిందని ఆయన ఆరోపించారు. అవినీతి కాంగ్రెస్కి రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బుద్ధి చెప్పి సిపిఐఎం బిఆర్ఎస్ జిడిపి పార్టీల అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. భద్రాచలం పట్టణ సమస్యలపై పూర్తి అవగాహన ఉన్నదని సిపిఐ ఎం సహకారంతో సర్పంచ్ ఎన్నికలలో గెలిచి నిస్వార్థ నిజాయితీ పరిపాలన అందిస్తానని హామీ ఇచ్చారు.
ప్రజా సమస్యలపై అవగాహన ఉన్న అభ్యర్థులను నిలబెడుతున్నాం

### గద్వాన దండకారణ్య పార్టీ కన్వీనర్ శరత్ బాబు

భద్రాచలం పట్టణ సమస్యలపై పూర్తి అవగాహన ఉండి నిజాయితీగా అభివృద్ధి చేసే అభ్యర్థులను కూటమి తరపున నిలబెడుతున్నామని గద్వా న దండకారణ్యపార్టీ కన్వీనర్ గుండి శరత్ బాబు స్పష్టం చేశారు. సిపిఎం బిఆర్ఎస్ జిడిపి పార్టీల కూటమి అభ్యర్థులను గెలిపించి అవినీతి కాంగ్రెస్ కి బుద్ధి చెప్పాలని కోరారు. మూడు పార్టీలతో పాటు కలిసి వచ్చే సామాజిక ఆదివాసి సంఘాలను కలుపుకొని ఈ ఎన్నికల బరిలో దిగుతున్నామని కూటమి సర్పంచ్ అభ్యర్థి అయిన రామకృష్ణాని అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించి గ్రామ స్వరాజానికి నాంది పలకాలని గుండు శరత్ బాబు పిలుపునిచ్చారు.
నిజాయితీ పాలనకు స్వాగతం పలకండి.....
ఎం బి నర్సారెడ్డి సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు
సిపిఐఎం బిఆర్ఎస్ జిడిపి కూటమి నిస్వార్థ నిజాయితీపరులను స్థానిక సంస్థల ఎన్నికలలో అభ్యర్థిగా నిలబెడుతుందని ఏమాత్రం అవినీతి చరిత్ర లేని నిస్వార్థ అభ్యర్థులను గెలిపించి నిజాయితీ పాలనకు భద్రాచలం పట్టణ ప్రజలు స్వాగతం పలకాలని ఎం బి నర్సారెడ్డి పట్టణ ప్రజలను కోరారు. పాలకులు స్థానిక సంస్థలను నిర్వీర్యం చేస్తున్నారని పంచాయతీలకు ఉండాల్సిన హక్కులను సైతం ఎమ్మెల్యేలు ఎంపీలు కాజేస్తున్నారని నర్సారెడ్డి ఆరోపించారు. అభివృద్ధి అంటే కేవలం సంపన్నులు ఉన్నచోటే కాదని పేదలు దళితులు బడుగు బలహీన వర్గాల నివాస ప్రాంతాలలో కూడా అభివృద్ధి చేస్తేనే సమగ్ర అభివృద్ధి అవుతుందని భద్రాచల పట్టణ సమగ్ర అభివృద్ధి కోసం కూటమి అభ్యర్థులను గెలిపించాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని నర్సారెడ్డి స్పష్టం చేశారు. ఈ పాత్రికేయుల సమావేశంలో సిపిఐ ఎం జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు సున్నం గంగా టిఆర్ఎస్ సీనియర్ నాయకులు ప్రమోద్ కుమార్ రామకృష్ణ జిడిపి పార్టీ నాయకులు గుండి ప్రదీప్ సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రం శెట్టి వెంకట రామారావు పారిల్లి సంతోష్ కుమార్ డి సీతాలక్ష్మి టిఆర్ఎస్ మహిళా నాయకులు పూజల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా శ్రీ చైతన్య స్కూల్, ఖమ్మం-1 బ్రాంచ్‌లో సామాజిక వారోత్సవ కార్యక్రమం

**సికె న్యూస్ ప్రతినిధి**
శ్రీ చైతన్య స్కూల్, ఖమ్మం%-%1 బ్రాంచ్‌లో సామాజిక వారోత్సవ కార్యక్రమాన్ని ఒక వారం పాటు విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు వివిధ దేశాల జెండాలు, భారత రాజ్యాంగంలోని మౌలిక హక్కులు మరియు కర్తవ్యాల గురించి అవగాహన పొందారు.సామాజిక వారోత్సవంలో భాగంగా వివిధ రాష్ట్రాల పండుగలు ు దీపావళి, దసరా, పొంగల్/సంక్రాంతి, ఓణం మొదలైన వాటిని ప్రతిబింబిస్తూ ప్రత్యేక ఎక్స్‌పోను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆయా పండుగల సంప్రదాయ వేషధారణలో పాల్గొని తమ ప్రతిభను సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా ప్రదర్శించారు. ఈ కార్యక్రమం ద్వారా "భిన్నత్వంలో ఏకత్వం " అనే భావన, వివిధ సంస్కృతుల సౌందర్యం, అన్ని మతాలను గౌరవించే తత్వం విద్యార్థులకు మరింత చేరువైంది. విద్యార్థుల గ్రాండ్ పేరెంట్స్ మరియు తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమానికి శ్రీ చైతన్య ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీ విద్య, డీజీఎం చేతన్ మాధుర్, ప్రిన్సిపల్ నివేదిత, వైస్ ప్రిన్సిపల్ యాచమనేని శశాంక్ ఇతర




బోధనా సిబ్బంది హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీమతి నివేదిత మాట్లాడుతూ, వివిధ పండుగల ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించి, ఆ మహెూత్సవాల వెనుక ఉన్న సాంస్కృతిక విలువలను తెలుసుకుని "ఇంక్రెడిబుల్ ఇండియా"లో భాగస్వాములుకావాలని ప్రేరేపించారు.

# పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు ప్రశాంతంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి...

**సబ్ ఇన్స్పెక్టర్ వీరేందర్**



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి :**పంచాయతీ ఎన్నికలలో ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలని సబ్ ఇన్స్పెక్టర్ వీరేందర్ అన్నారు రాబోవు పంచాయతి ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని పంచాయతీ ఎలక్షన్ లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ఎలక్షన్లలో ఎలాంటి గొడవలు చేయకుండా ఉండాలని రాబోవు పంచాయితీ ఎన్నికలలో మండల ప్రజలు ప్రశాంతంగా ఓటు హక్కును వినియోగించు కోవాలని ప్రజలను కోరినారు.

# కటుదిట్టమైన ఏర్పాట్లతో గ్రామ పంచాయతీ నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ...

- సాధారణ ఎన్నికల పరిశీలకులు ఖర్తడే కాళీచరణ్ సుదామ రావు
- జిల్లాలో ప్రశాంతమైన వాతావరణంలో మొదటి విడత నామినేషన్ల ఘట్టం
- ఎన్నికల విధుల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలి
- చిమ్మపూడి, కోయచెలక గ్రామ పంచాయతి కార్యాలయంలో మొదటి విడత పంచాయతి ఎన్నికల నామినేషన్ స్వీకరణ ప్రక్రియను తనిఖీ చేసిన సాధారణ ఎన్నికల పరిశీలకులు, జిల్లా కలెక్టర్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, నవంబర్ -29**
ఎన్నికల నిబంధనల ప్రకారం అప్రమత్తంగా ఉంటూ విధులు కట్టుదిట్టంగా నిర్వహించాలని సాధారణ ఎన్నికల పరిశీలకులు ఖర్తడే కాళీచరణ్ సుదామ రావు అన్నారు. శుక్రవారం రఘునాథపాలెం మండలంలో మొదటి విడత గ్రామ పంచాయతి ఎన్నికల నామినేషన్ స్వీకరణ ప్రక్రియను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ లతో కలిసి ఎన్నికల సాధారణ పరిశీలకులు పరిశీలించారు. చిమ్మపూడి గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కోటపాడు, చిమ్మపూడి, కోయచెలక గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రేగులచెలక, కోయచెలక, శివాయిగూడెం గ్రామాల నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను తనిఖీ చేశారు. అభ్యర్థులు దాఖలు చేసిన నామినేషన్ ప్రతాలను పరిశీలించారు. ఎన్నికల విధులు, బాధ్యతల పట్ల సంబంధిత అధికారులకు పలు ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా సాధారణ ఎన్నికల పరిశీలకులు ఖర్తడే కాళీచరణ్ సుదామ రావు మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో నామినేషన్లు చాలా ముఖ్యమైన ఘట్టమని, నామినేషన్ పత్రాలలో ప్రతి అంశం సరిగా ఉన్నాయో, లేవో జాగ్రత్తగా నిబంధనల ప్రకారం చూడాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్ కు విధిగా కొత్త బ్యాంక్ ఖాతా తీసుకునే విధంగా వారికి తెలియజేయాలని సూచించారు. ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ ఒరిజినల్ పత్రాలను సంబంధిత గ్రామ పంచాయతీలలోని ఆర్వో ల వద్ద పొందవచ్చని తెలిపారు. వార్డు సభ్యుడు పోటీ కోసం అదే వార్డు సభ్యుడు ప్రపోజర్ గా ఉండాలని అన్నారు. సర్పంచ్ గా పోటీచేసే అభ్యర్థి డిపాజిట్ క్రింద కేటగిరి వారిగా చెల్లించాలని, ఏమైనా అప్పీల్ ఉంటే ఆర్డీవోను సంప్రదించాలని సూచించారు. నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, అప్పీళ్ళ పరిష్కారం, గుర్తుల కేటాయింపు, పోటి చేసే అభ్యర్థుల ప్రకటన పకడ్బందీగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎన్నికల్లో పోటీ చేయు అభ్యర్థులకు సంబంధించిన కర పత్రాలు, గోడపత్రాలు, ప్రచార వాహనాల అనుమతులను తీసుకోవాలంటే సంబంధిత మండల అధికారులను సంప్రదించాలని తెలిపారు. గ్రామాలలో సర్పంచ్ అభ్యర్థి, వార్డు సభ్యుల నామినేషన్ దాఖలును రోజు వారిగా ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. అభ్యర్థుల యొక్క అన్ని వివరాలు నామినేషన్ పత్రాలలో పూర్తిగా నమోదు చేసేందుకు అవగాహకు హెల్ప్ డెన్స్ లో నివృత్తి చేసుకోవచ్చని, ప్రతి చిన్న అంశాన్ని, అనుమానాలకు తావులేకుండా పూర్తి స్థాయిలో తెలుసుకోవాలని వివరించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళికి లోబడి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఎలాంటి పొరపాట్లు జరుగకుండా పగడ్బందీగా ఎన్నికలు నిర్వహించుటకు అధికారులు సమన్వయంతో క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. సాధారణ ఎన్నికల పరిశీలకులు, కలెక్టర్ వెంట రఘునాథపాలెం మండల తహసీల్దారు శ్వేత, లింగనాయక్ ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇద్దరు గంజాయి పెడ్లర్లను అదుపులోకి తీసుకుని పోలీసులు

88 ప్యాకెట్లలో ఉన్న 425 గ్రాముల గంజాయి స్వాధీనం





**పరవాడ, సికె న్యూస్ ప్రతినిధి నవంబర్ 28:** పరవాడ డీఏస్పీ వి. విష్ణు స్వరూప్ మార్గదర్శకత్వంలో, సీఐ ఆర్. మల్లికార్జున రావు పర్యవేక్షణలో, ఎస్ఐ భీమరాజు సిబ్బందితో కలిసి పరవాడ గ్రామ శివారులో గంజాయి అక్రమ రవాణా పై దాడి నిర్వహించారు. ఈ దాడిలో ఇద్దరు వ్యక్తులను అదుపు లోకి తీసుకుని, మధ్యవర్తుల సమక్షంలో సోదా చేయగా 88 చిన్న ప్యాకెట్లలో మొత్తం 425 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకోవడం జరిగింది. అదుపులోకి తీసుకున్న రశ్మి రంజన్ బెహరా, వయస్సు 38, పొడకాంతి గ్రామం, ఒడిశా. బి. సత్యనారాయణ, వయస్సు 64, సిరసపల్లి కొత్తూరు, అనకాపల్లి గా తెలిపారు. పోలీసుల ప్రాథమిక విచారణలో వీరు పరవాడ, తానం, తాడి, లంకెలపాలెం ప్రాంతాలలో గంజాయిని చిన్న చిన్న పొట్లాలుగా చేసి అమ్ముతున్నట్లు బయటపడింది. దీనితో స్థానిక గంజాయి పేడ్లింగ్ నెట్‌వర్క్‌ను గుర్తించి పూర్తిగా నిర్వీర్యం చేయడం జరిగింది. ఇద్దరి పై ఎన్డిపిఎస్ చట్టం యు/ఎస్ 20(బి)(ఐఐ)(ఏ ) ఆర్/డబ్ల్యు 8(సి) కింద కేసు నమోదు చేయడమైనది. ఈ దాడిలో సిబ్బంది హెచ్సి జి. లోవరాజు, కానిస్టేబుళ్లు వి. పోలిరాజు, విటిఏ బాబు పాల్గొన్నారు.

# రాకపోకలకు అంతరాయము లేకుండా రైల్వే బ్రిడ్జి నిర్మాణం వేగవంతం చేయాలి



**నక్కపల్లి, సికె న్యూస్ ప్రతినిధి నవంబర్ 28 :** నక్కపల్లి మండలం లో మెరక గ్రామాల ప్రజల రాకపోకలకు అంతరాయము లేకుండా బ్రిడ్జి నిర్మాణం పనులు వేగవంతం చేయాలని పాయకరావుపేట నియోజకవర్గం టీడీపీ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ అన్నారు. గొడిచర్ల కొత్తూరు గ్రామానికి సమీపంలో ఉన్న రైల్వే ట్రాక్ , బ్రిడ్జి మరమత్తులు పనులను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెరక గ్రామాలైన డొంకాడ, గోడిచర్ల ,జగన్నాధపురం, సిహెచ్ కొత్తూరు, చీడిక, ముకుందరాజుపేట, దోశలపాడు అగ్రహారం ,తదితర గ్రామాల ప్రజలు జాతీయ రహదారికి రావడానికి మార్గ మధ్యలో ఉన్న రైల్వే బ్రిడ్జి మరమత్తు జరుగుతున్నాయన్నారు. రైల్వే సిబ్బంది రహదారి నిర్మాణం లో మెరక గ్రామాలు నుండి వాహనాలు వెళ్లకుండా కాంక్రీట్ పనులు చేయడము వల్ల రాకపోకలకు తీవ్ర ఇబ్బంది పడుతున్న విషయాన్ని మెరక గ్రామాల ప్రజలు తమ దృష్టి కి తీసుకొచ్చారన్నారు. ఇక్కడ సమస్యను హెూం మంత్రి అనితకు వివరించడంతో రైల్వే సిబ్బందితో ఫోన్లో మాట్లాడి ప్రజల రాకపోకలకు ఇబ్బంది లేకుండా చూడాలని చెప్పడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నక్కపల్లి మండల టీడీపీ అధ్యక్షులు గింజాల లక్ష్మణరావు,గొడిచర్ల పిఏసీఎస్ చైర్మన్ దార్లకృష్ణ, నానేపల్లి రాఘవ, వైబోయిన రమణ, ప్రగడ మాణిక్యం , ప్రగడ బుజ్జి ,దార్ల నాగరాజు ,వేదుళ్ళ రాజు , నాయకులు కార్యకర్తలు పాల్గన్నారు.

# కొనసాగుతున్న కోటి సంతకాల సేకరణ



**నక్కపల్లి, సికె న్యూస్ ప్రతినిధి నవంబర్ 28 :** మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చేయడాన్ని నిరసిస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన కోటి సంతకాల కార్యక్రమం మండలంలో నిర్విఘ్నంగా కొనసాగుతుంది. శుక్రవారం రాజయ్యపేట చుక్కలవాని లక్ష్మీ పురం, రమణయ్యపేట, తదితరు గ్రామాల్లో సంతకాల సేకరణ జరిగింది. ఈ సందర్భంగా జడ్పీటీసీ సభ్యురాలు గోసల కాసులమ్మ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణను చేయడాన్ని నిరసిస్తూ వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కోటి సంతకాల ఉద్యమం చేపట్టడం జరిగిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సంతకాల సేకరణ కార్యక్రమం దిగ్విజయంగా నిర్వహిస్తున్నారని ఆమె తెలిపారు. ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ చేపట్టిన సంతకాల సేకరణకు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందన్నారు. ప్రజల వద్ద నుండి సేకరించిన కోటి సంతకాల నివేదిక రాష్ట్ర గవర్నర్ కు అందజేయడం జరుగుతుందని ఆమె తెలిపారు.

# ఎన్నికల విధులను ప్రణాళిక బద్ధంగా నిర్వహించాలి....

- సాధారణ ఎన్నికల పరిశీలకులు ఖర్తడే కాళీచరణ్ సుదామ రావు
- ప్రతి ఫిర్యాదును తప్పనిసరిగా నమోదు చేసి తదుపరి చర్యలు తీసుకోవాలి
- ప్రసార మాధ్యమాల ప్రకటనలపై నిఘా పెట్టాలి
- పంచాయతీ ఎన్నికల సందర్భంగా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్, మీడియా సెంటర్ ను పరిశీలించిన సాధారణ ఎన్నికల పరిశీలకులు



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, నవంబర్ -29**

ఎన్నికల విధులను అధికారులు ప్రణాళిక బద్ధంగా నిర్వహించాలని సాధారణ ఎన్నికల పరిశీలకులు ఖర్తడే కాళీచరణ్ సుదామ రావు అన్నారు.

సాధారణ ఎన్నికల పరిశీలకులు, పంచాయతీ ఎన్నికల సందర్భంగా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్, ఎంసిఎంసి సెల్, మీడియా సెంటర్లను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్ లతో కలిసి పరిశీలించారు.

ఈ సందర్భంగా సాధారణ ఎన్నికల పరిశీలకులు ఖర్తడే కాళీచరణ్ సుదామ రావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి సమాన హక్కులు కల్పిస్తూ పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించేందుకు భారత ఎన్నికల కమీషన్ ఎన్నికల ప్రవర్తన నియమావళిని, నిబంధనలను రూపొందించిందని వాటిని నిష్పక్షపాతంగా అమలు చేయడం మన కర్తవ్యమని అన్నారు.

1077 టోల్ ఫ్రీ నెంబర్, సామాజిక మాధ్యమాలలో, ఎలక్ట్రానిక్ మీడియా మానిటరింగ్ నుంచి వచ్చే ఫిర్యాదులను వెంటనే క్షేత్ర స్థాయిలో ఉన్న బృందాలకు తెలియజేసి వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రతి మండలంలో పనిచేసే ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, స్టాటిక్ సర్వేలైన్స్ బృందాల వివరాలను నోటీస్ బోర్డు ద్వారా తెలియజేయాలని సూచించారు.

సామాజిక మాధ్యమాల్లో ఎన్నికలకు సంబంధించి నిరంతరం పర్యవేక్షణ జరగాలని, సోషల్ మీడియాలో వచ్చే పోస్టులపై ప్రత్యేక దృష్టిసారించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి అతిక్రమించిన పోస్టులపై చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని స్పష్టం చేసారు.

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ వచ్చే ప్రతి ఫిర్యాదును రిజిస్టర్ లో నమోదు చేసుకుని వెంటనే క్షేత్ర స్థాయిలో పని చేస్తున్న ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలకు, స్టాటిక్ సర్వేలెన్సు బృందాలకు సమాచారం అందించాలని అన్నారు.

సామాజిక మాధ్యమాలలో ఎన్నికల నిర్వహణ పట్ల అపోహలు కలిగే దుష్ప్రచారాలు గమనించిన వెంటనే సంబంధిత రిటర్నింగ్ అధికారికి సమాచారం చేరే విధంగా సత్వర చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

జిల్లాలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి ప్రతి బృందం మూడు షిఫ్టులలో 24 గంటల పాటు పనిచేస్తుందని, దానికి అనుగుణంగా సిబ్బంది నియామకం, అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సన్యాసయ్య, డిపిఓ ఆశాలత, డీపీఆర్ఓ ఎం.ఏ. గౌస్, ఎంసిఎంసి కమిటీ సభ్యులు మురళి, రమేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# స్వేచ్ఛ, న్యాయబద్ధ ఎన్నికల నిర్వహణ....



**సాధారణ ఎన్నికల పరిశీలకులు ఖర్తడే కాళీచరణ్ సుదామ రావు**

**ఎం.సి.సి. ఉల్లంఘనల పట్ల కఠినంగా వ్యవహరించాలి**

**ఎన్నికల ఫిర్యాదుల నమోదుకు ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు**

**ఎన్నికల ప్రచార ప్రక్రియను రెవెన్యూ అధికారులు రెగ్యులర్ గా మానిటర్ చేయాలి**

**పంచాయతీ ఎన్నికల నిర్వహణపై సమీక్షించిన సాధారణ ఎన్నికల పరిశీలకులు**

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, నవంబర్ -29**

జిల్లాలో పంచాయతీ ఎన్నికలు స్వేచ్ఛ, న్యాయబద్ధ నిర్వహణకు అన్ని చర్యలు చేపట్టాలని సాధారణ ఎన్నికల పరిశీలకులు ఖర్తడే కాళీచరణ్ సుదామ రావు అన్నారు.

సాధారణ ఎన్నికల పరిశీలకులు, కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ లతో కలిసి పంచాయతీ ఎన్నికల నిర్వహణపై సంబంధిత ఎన్నికల నోడల్ అధికారులతో సమీక్షించారు.

ఈ సందర్భంగా సాధారణ ఎన్నికల పరిశీలకులు ఖర్తడే కాళీచరణ్ సుదామ రావు మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించాలని, ఎక్కడ చిన్న పొరపాటు జరగడానికి ఆస్కారం ఇవ్వవద్దని, స్వేచ్ఛ, న్యాయబద్ధ ఎన్నికల నిర్వహణ జరగాలని స్పష్టం చేశారు. ఎం.సి.సి. నిబంధనలు ఉల్లంఘనలు జరగకుండా చూడాలని, అభ్యర్థులు వినూత్న రీతిలో ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు ప్రయత్నిస్తారని, దీనిని నిరోధించేందుకు పక్కా నిఘా పెట్టాలని అన్నారు.

ప్రభుత్వ ఉద్యోగులు, సిబ్బంది ఎక్కడా కూడా ఎన్నికల ప్రచారంలో భాగస్వామ్యం కావద్దని తెలిపారు. అభ్యర్థుల ఫిర్యాదుల స్వీకరణకు ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేసి వాటి పరిష్కారానికి కృషి చేయాలని, తద్వారా ఎన్నికల పట్ల నమ్మకం పెరుగుతుందని, చిన్న ఫిర్యాదును కూడా నిర్లక్ష్యం చేయవద్దని అన్నారు.

ప్రతి ఒక్కరు తమ విధులను పకడ్బందీగా నిర్వహిస్తూ బృందంగా పని చేయాలని, ఎన్నికలు పారదర్శకంగా జరగాలని అన్నారు. ఎఫ్.సి.టి., ఎస్.ఎస్.టి. ఏర్పాటు, ఫిర్యాదుల నమోదు టోల్ ఫ్రీ నెంబర్ 1077 పట్ల విస్తృతంగా ప్రచారం కల్పించాలని అన్నారు.

అనంతరం ఎన్నికల సిబ్బంది శిక్షణ, బ్యాలెట్ పేపర్, ప్రింటింగ్ మెటీరియల్ మొదలగు వివిధ అంశాలకు సంబంధించిన అంశాలను సంబంధిత నోడల్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.

సమీక్ష లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఎన్నికలకు సంబంధించి వచ్చే వివిధ ఫిర్యాదులను పరిశీలించి సమస్యలను పరిష్కరించేందుకు డిఆర్ఓ ఆధ్వర్యంలో వ్యవస్థ ఏర్పాటు చేశామని అన్నారు. ఎన్నికల నిబంధనల ఉల్లంఘనలపై ఫిర్యాదు చేసేందుకు ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 1077 పట్ల విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు.

నామినేషన్లు ముగిసి అభ్యర్థులు ఫైనల్ అయిన తర్వాత ప్రలోభాలు పెరిగే అవకాశం ఉందని, క్షేత్రస్థాయిలో బృందాలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఎన్నికల ప్రచారంను తహసిల్దార్, ఆర్డిఓ రెగ్యులర్ గా మానిటరింగ్ చేయాలని, కులాలు, మతాలను రెచ్చగొట్టే విధంగా ఎవరైనా వ్యాఖ్యలు చేస్తే రికార్డు చేసి నిబంధనలను ప్రకారం వారిని పోటీ నుంచి తొలగించే అవకాశం ఉంటుందని అన్నారు.

ఎన్నికల సిబ్బంది కేటాయింపు పోలింగ్ కేంద్రాల వారీగా 3వ ర్యాండమైజేషన్ సాధారణ పరిశీలకుల ఆధ్వర్యంలో చేపట్టాలని అన్నారు. ప్రస్తుత ఎన్నికలలో పోటీ చేసే ప్రతి అభ్యర్థి నుంచి ఎన్నికలు ముగిసిన 45 రోజుల లోపు వ్యయం వివరాలు సేకరించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికల్లో పోటీ చాలా తీవ్రంగా ఉంటుందని, ఎక్కడ ఎటువంటి సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా ఎన్నికలు జరిగేందుకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని అన్నారు. కులాలు, మతాల మధ్య ఎటువంటి విద్వేషాలు రెచ్చగొట్టే చర్యలు ఉపేక్షించడం జరగదని అన్నారు. ఈ సమావేశంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, డిఆర్ఓ పద్మశ్రీ, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, డిఆర్డిఓ సన్యాసయ్య, డీపీఓ ఆశాలత, డిపిఆర్ఓ ఎం.ఏ. గౌస్, జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి టి. సునీల్ రెడ్డి, డిఈఓ చైతన్య జైని, సిపిఓ శ్రీనివాస్, ఆర్టీఓ వెంకట రమణ, డిసిఓ గంగాధర్, ఆర్డీఓ నరసింహా రావు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ ఎం. అపూర్వ, డిప్యూటీ సిఈఓ నాగ పద్మజ, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, ఈడిఎం. దుర్గాప్రసాద్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పోక్సో కేసులో నిందితుడికి 3 సం.ల. జైలు, జరిమాన

విజయనగరం జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్



**విజయనగరం, సికె న్యూస్ ప్రతినిధి నవంబర్ 28:** జిల్లా మహిళా పోలీసు స్టేషను 2025 సం.లో నమోదైన పోక్సో కేసులో నిందితుడు విజయనగరం పట్టణానికి చెందిన వడిమజ్జి రవి, 49 సం.లు) కు విజయనగరం పోక్సో ప్రత్యేక న్యాయమూర్తి కే.నాగమణి 3 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ.3,000/-లు జరిమానా విధించడంతోపాటు, బాధితురాలికి పరిహారంగా రూ.50 వేలు మంజూరు చేస్తూ శుక్రవారం తీర్పు వెల్లడించారని విజయనగరం జిల్లా ఎస్పీ ఎ.ఆర్. దామోదర్ తెలిపారు. వివరాల్లోకి వెళ్ళితే విజయనగరం పట్టణం అద్దెపల్లివారి వీధిలో నివాసం ఉంటున్న నిందితుడు వడిమజ్జి రవి (49సం.లు) తే. 21-01-2025 దిన అదే వీధికి చెందిన ఒక మైనరు బాలిక (13 సం.లు)ను ఇంట్లోకి పిలిచి ఎవరులేని సమయంలో లైంగిక దాడికి పాల్పడినట్లుగా మైనరు బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదు పై అప్పటి మహిళా పోలీసు స్టేషను ఎస్ఐ బి. రేవతి తే.21.01.2025 దిన పోక్సో చట్టం ప్రకారం కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్టు చేసి రిమాండుకు తరలించారన్నారు. అనంతరం, అప్పటి మహిళా పోలీస్ స్టేషన్ ఎస్.ఐ బి.భాగ్యం కేసు దర్యాప్తు చేపట్టి, నిందితుడి పై న్యాయ స్థానంలో అభియోగ పత్రం దాఖలు చేసారన్నారు. నిందితుడు వడిమజ్జి రవి, (49 సం.లు)పై నేరారోపణలు రుజువు కావడంతో విజయనగరం స్పెషల్ జడ్జి ఫర్ పోక్సో కోర్టు కె.నాగమణి నిందితుడికి 3 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ. 3,000/-లు జరిమాన విధించడంతో పాటు, బాధితురాలికి పరిహారంగా రూ.50 వేలు మంజూరు చేస్తూ తీర్పు వెల్లడించారని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కేసులో నిందితుడి పై నేరం నిరూపణ అయ్యే విధంగా పోలీసులు తరుపున ఫోక్సో కోర్టు ఇన్చార్జ్ పబ్లిక్ ప్రాసిక్యూటరు ఎం.ఖజానారావు వాదనలు వినిపించారన్నారు. ఈ కేసులో క్రియాశీలకంగా పని చేసి, నిందితుడిని శిక్షించబడే విధంగా సమర్థవంతంగా పని చేసిన మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పీ ఆర్.గోవిందరావు, సి.ఐ. ఇ.నరసింహ మూర్తి, సి.ఎం.ఎస్. హెచ్.సి. సిహెచ్.రామకృష్ణ, కోర్టు కానిస్టేబులు జి.సూరపు నాయుడు, స్పెషల్ పిపి ఎం.ఖజానా రావులను జిల్లా ఎస్పీ ఎ.ఆర్. దామోదర్ ప్రత్యేకంగా అభినందించారు.

# సమస్యా పరిష్కారం.. ఉద్యోగ పురస్కారం



**మెరుగైన జీవితం కోసం కార్పొరేట్ సంస్థల్లో కొలువులు ఆశించే యువతకు సాంకేతిక పరిజ్ఞానంతో పాటూ సమస్యా పరిష్కార నైపుణ్యాలూ ఎంతో అవసరం. ఈ విషయంలో యాజమాన్యాలకు ప్రతి ఉద్యోగిపైనా కొన్ని అంచనాలు ఉంటాయి. కాలేజీల్లో కేస్ స్టడీస్, గ్రూప్ డిస్కషన్ల రూపంలో విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నప్పటికీ, ఇవి ఊహాజనిత ఆధారంగా ఉంటాయి. కార్పొరేట్ ప్రపంచంలో.. కంటికి కనిపించని సమస్యలెన్నో ఉంటాయి. వాటిని సమర్థంగా ఎదుర్కొంటేనే ఉద్యోగ లక్ష్యాలు సాధించడం వీలవుతుంది. ఉద్యోగార్థుల్లో సమస్యా పరిష్కార సామర్థ్యాన్ని యాజమాన్యాలు గమనిస్తాయి.**

కార్పొరేట్ ప్రపంచంలో ఉద్యోగి విజయాన్ని నిర్దేశించే కొన్ని అంశాల్లో.. ఎదురు చూడని సమస్యలను గుర్తించి, వాటిని పరిష్కరించే నైపుణ్యం ప్రధానమైంది. కాలేజీల్లో ఈ నైపుణ్యాలను ప్రత్యేకించి బోధించరు. సంస్థల్లోనూ ప్రత్యేకంగా నేర్పరు. ఇవి పరిణతితో, పరిశీలనతో తెలుసుకోవాల్సిన అంశాలు. ఈ నైపుణ్యం ఉన్నవారు కార్పొరేట్ ఉద్యోగాల్లో వేగంగా అభివృద్ధి సాధించగలరు.

**నైపుణ్యం సాధిద్దామిలా..**

సమస్యా పరిష్కార నైపుణ్యం సాధించాలంటే.. దాన్ని గుర్తించి, మూల కారణాన్ని అర్థం చేసుకోవాలి. ఒక మార్గంలో పరిష్కారం కనిపించనప్పుడు ప్రత్యామ్నాయ విధానాలను అన్వేషించి, సమస్యను విశ్లేషించాలి. అవసరం మేరకు దాన్ని సీనియర్ల దృష్టిలో ఉంచి, వారి సలహా తీసుకుని, బాధ్యతతో అమలు చేయగల నైపుణ్యాన్ని ప్రతి ఉద్యోగార్థి నుంచీ కార్పొరేట్ యాజమాన్యాలు ఆశిస్తుంటాయని గుర్తించాలి.

**ఆలోచిస్తేనే..**

హారిక టెక్నాలజీ ఆధారిత 'న్యూ ఏజ్' కంపెనీ లాజిస్టిక్స్ (రవాణా నిర్వహణ) శాఖలో ట్రెయినీగా చేరింది. మెటీరియల్, ఆలస్యంగా డెలివరీ అవుతోందని కస్టమర్ల నుంచి ఫిర్యాదులు అందాయి. సరకు రవాణా అయ్యే సమయాల్లో రహదారి చాలా రద్దీగా ఉండటమే డెలివరీ ఆలస్యానికి మూల కారణమని ఆమె గుర్తించింది. దీనికి పరిష్కారంగా.. 'వేర్ హౌస్' (గిడ్డంగి) టీమ్‌తో మాట్లాడి ప్రత్యామ్నాయ రూట్ మ్యాప్ తయారు చేసి, డెలివరీ వాహనం ప్రయాణించేందుకు కొత్త టైమ్ స్లాట్లు సూచించింది. తనకు ఫిర్యాదులు అందినప్పటి నుంచీ సమస్య పరిష్కారానికి తాను చేసిన సూచనలను క్షుణ్నంగా మేనేజర్‌కు వివరించింది హారిక. వాటికి 'ఇంప్రెస్' అయిన మేనేజర్ ఆమెను



అభినందించి, ప్రోత్సాహక బహుమతి ప్రకటించి, అదనపు బాధ్యతలు అప్పగించారు.

**వదిలేస్తే ..**

రాజు ఒక సంస్థలో డేటా ఎంట్రీ ఆపరేటర్‌గా చేరాడు. టీమ్ లీడర్ ఇచ్చిన డేటా ఎంట్రీ చేసే ప్రోగ్రాంలో ఎర్రర్ కనిపించింది. ఆ ఎర్రర్‌ను పరిష్కరించలేక నిరుత్సాహానికి గురై, 'తర్వాత చూద్దాంలే' అని వాయిదా వేశాడు. సమస్యను విశ్లేషించినప్పుడు డేటా ఎంట్రీలో జరిగిన పొరపాటును మేనేజర్ గుర్తించారు. ఇదే విషయం గురించి రాజుతో మాట్లాడితే..

తాను సమస్య తీవ్రతను అర్థం చేసుకోలేక పోయానని, తప్పును అంగీకరించాడు. ఆ పొరపాటుకూ, ఇతరుల దృష్టికి తీసుకెళ్లనందుకూ రాజుపై మేనేజర్‌కు నమ్మకం తగ్గి, అతడికి హెచ్చరిక నోటీసు ఇచ్చారు. ఇది రాజు కెరియర్‌లో ఒక తీరని మచ్చగా మిగిలింది.

**రాజీపడితే సంజాయిషీ**

దిలీప్ కార్పొరేట్ కాలేజీలో ఇంజినీరింగ్ పూర్తి చేసి, బహుళ జాతి సంస్థలో డెవలపర్‌గా చేరాడు. ఒక కొత్త డిజైన్ అభివృద్ధి చేసే బాధ్యతను అతడికి టీమ్ లీడర్ అప్పగించారు. ఈ ప్రాజెక్టు డిజైన్ రూపకల్పనలో ఏదో లోపం ఉందని దిలీప్‌కు అనుమానం వచ్చింది. ఈ సమస్యను బృంద సభ్యుల, టీమ్ లీడర్ల దృష్టికి తీసుకెళ్లకుండా అలాగే కొనసాగించాడు. టీమ్‌కు ప్రాజెక్టును ప్రజంట్ చేస్తున్నప్పుడు విలువల్లో తేడాలు వచ్చి అది ఫెయిల్ అయింది. సమస్య ఉందన్న అనుమానం వచ్చినప్పటికీ, సమయానికి పరిష్కరించక పోవడంతో ప్రాజెక్టు స్వరూపం మారింది. ఫలితంగా టీమ్ అందరికీ సంజాయిషీ ఇచ్చుకోవాల్సి వచ్చింది. దిలీప్ పని తీరుపై అసంతృప్తితో యాజమాన్యం అతడిపై చర్య తీసుకుంది. ఒక విలువైన పని చేస్తున్నప్పుడు తన స్థాయిలో పరిష్కారానికి వీలుకాని సమస్య ఎదురైతే దాన్ని సీనియర్ల దృష్టికి తీసుకెళ్లడం బాధ్యత అవుతుంది.

పరిష్కరించలేని సమస్య ఎదురైనప్పుడు నిరుత్సాహానికి గురై, సమస్యతో రాజీ పడకుండా, కొత్త ఆలోచనలతో పరిష్కార మార్గాలను అన్వేషిస్తే సృజనాత్మకత మెరుగుపడుతుంది. ఉద్యోగి సమస్యను పరిష్కరించలేనప్పుడు.. జట్టులోని ఇతర సభ్యుల సహకారం కోరడం ద్వారా సహోద్యోగులతో కమ్యూనికేషన్ మెరుగుపడుతుంది. సమస్య మూలాలను తెలుసుకోకుండా రాజీ పడితే ఉద్యోగులు ఆత్మవిశ్వాసం కోల్పోతారు. ఇది కెరియర్‌పై ప్రతికూల ప్రభావం చూపుతుంది.


# సమస్యా పరిష్కారం.. ఉద్యోగ పురస్కారం

మెరుగైన జీవితం కోసం కార్పొరేట్ సంస్థల్లో కొలువులు ఆశించే యువతకు సాంకేతిక పరిజ్ఞానంతో పాటూ సమస్యా పరిష్కార నైపుణ్యాలూ ఎంతో అవసరం. ఈ విషయంలో యాజమాన్యాలకు ప్రతి ఉద్యోగిపైనా కొన్ని అంచనాలు ఉంటాయి. కాలేజీల్లో కేస్ స్టడీస్, గ్రూప్ డిస్కషన్ల రూపంలో విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నప్పటికీ, ఇవి ఊహాజనిత ఆధారంగా ఉంటాయి. కార్పొరేట్ ప్రపంచంలో.. కంటికి కనిపించని సమస్యలెన్నో ఉంటాయి. వాటిని సమర్థంగా ఎదుర్కొంటేనే ఉద్యోగ లక్ష్యాలు సాధించడం వీలవుతుంది. ఉద్యోగార్థుల్లో సమస్యా పరిష్కార సామర్థ్యాన్ని యాజమాన్యాలు గమనిస్తాయి.కార్పొరేట్ ప్రపంచంలో ఉద్యోగి విజయాన్ని నిర్దేశించే కొన్ని అంశాల్లో.. ఎదురు చూడని సమస్యలను గుర్తించి, వాటిని పరిష్కరించే నైపుణ్యం ప్రధానమైంది. కాలేజీల్లో ఈ నైపుణ్యాలను ప్రత్యేకించి బోధించరు. సంస్థల్లోనూ ప్రత్యేకంగా నేర్పరు. ఇవి పరిణతితో, పరిశీలనతో తెలుసుకోవాల్సిన అంశాలు. ఈ నైపుణ్యం ఉన్నవారు కార్పొరేట్ ఉద్యోగాల్లో వేగంగా అభివృద్ధి సాధించగలరు.

**నైపుణ్యం సాధిద్దామిలా..**

సమస్యా పరిష్కార నైపుణ్యం సాధించాలంటే.. దాన్ని గుర్తించి, మూల కారణాన్ని అర్థం చేసుకోవాలి. ఒక మార్గంలో పరిష్కారం కనిపించనప్పుడు ప్రత్యామ్నాయ విధానాలను అన్వేషించి, సమస్యను విశ్లేషించాలి. అవసరం మేరకు దాన్ని సీనియర్ల దృష్టిలో ఉంచి, వారి సలహా తీసుకుని, బాధ్యతతో అమలు చేయగల నైపుణ్యాన్ని ప్రతి ఉద్యోగార్థి నుంచీ కార్పొరేట్ యాజమాన్యాలు ఆశిస్తుంటాయని గుర్తించాలి.

**ఆలోచిస్తేనే..**

హారిక టెక్నాలజీ ఆధారిత 'న్యూ ఏజ్' కంపెనీ లాజిస్టిక్స్ (రవాణా నిర్వహణ) శాఖలో ట్రెయినీగా చేరింది. మెటీరియల్, ఆలస్యంగా డెలివరీ అవుతోందని కస్టమర్ల నుంచి ఫిర్యాదులు అందాయి. సరకు రవాణా అయ్యే సమయాల్లో రహదారి చాలా రద్దీగా ఉండటమే డెలివరీ ఆలస్యానికి మూల కారణమని ఆమె గుర్తించింది. దీనికి పరిష్కారంగా.. 'వేర్ హౌస్' (గిడ్డంగి) టీమ్‌తో మాట్లాడి ప్రత్యామ్నాయ రూట్ మ్యాప్ తయారు చేసి, డెలివరీ వాహనం ప్రయాణించేందుకు కొత్త టైమ్ స్లాట్లు సూచించింది. తనకు ఫిర్యాదులు అందినప్పటి నుంచీ సమస్య పరిష్కారానికి తాను చేసిన సూచనలను క్షుణ్నంగా మేనేజర్‌కు వివరించింది హారిక. వాటికి 'ఇంప్రెస్' అయిన మేనేజర్ ఆమెను అభినందించి, ప్రోత్సాహక బహుమతి ప్రకటించి, అదనపు బాధ్యతలు అప్పగించారు.

**వదిలేస్తే ..**

రాజు ఒక సంస్థలో డేటా ఎంట్రీ ఆపరేటర్‌గా చేరాడు. టీమ్ లీడర్ ఇచ్చిన డేటా ఎంట్రీ చేసే ప్రోగ్రాంలో ఎర్రర్ కనిపించింది. ఆ ఎర్రర్‌ను పరిష్కరించలేక నిరుత్సాహానికి గురై, 'తర్వాత చూద్దాంలే' అని వాయిదా వేశాడు. సమస్యను విశ్లేషించినప్పుడు డేటా ఎంట్రీలో జరిగిన పొరపాటును మేనేజర్ గుర్తించారు. ఇదే విషయం గురించి రాజుతో మాట్లాడితే.. తాను సమస్య తీవ్రతను అర్థం చేసుకోలేక పోయానని, తప్పును అంగీకరించాడు. ఆ పొరపాటుకూ, ఇతరుల దృష్టికి తీసుకెళ్లనందుకూ రాజుపై మేనేజర్‌కు నమ్మకం తగ్గి, అతడికి హెచ్చరిక నోటీసు ఇచ్చారు. ఇది రాజు కెరియర్‌లో ఒక తీరని మచ్చగా మిగిలింది.

**రాజీపడితే సంజాయిషీ**

దిలీప్ కార్పొరేట్ కాలేజీలో ఇంజినీరింగ్ పూర్తి చేసి, బహుళ జాతి సంస్థలో డెవలపర్‌గా చేరాడు. ఒక కొత్త డిజైన్ అభివృద్ధి చేసే బాధ్యతను అతడికి టీమ్ లీడర్ అప్పగించారు. ఈ ప్రాజెక్టు డిజైన్ రూపకల్పనలో ఏదో లోపం ఉందని దిలీప్‌కు అనుమానం వచ్చింది. ఈ సమస్యను బృంద సభ్యుల, టీమ్ లీడర్ల దృష్టికి తీసుకెళ్లకుండా అలాగే కొనసాగించాడు. టీమ్‌కు ప్రాజెక్టును ప్రజంట్ చేస్తున్నప్పుడు విలువల్లో తేడాలు వచ్చి అది ఫెయిల్ అయింది. సమస్య ఉందన్న అనుమానం వచ్చినప్పటికీ, సమయానికి పరిష్కరించక పోవడంతో ప్రాజెక్టు స్వరూపం మారింది. ఫలితంగా టీమ్ అందరికీ సంజాయిషీ ఇచ్చుకోవాల్సి వచ్చింది. దిలీప్ పని తీరుపై అసంతృప్తితో యాజమాన్యం అతడిపై చర్య తీసుకుంది. ఒక విలువైన పని చేస్తున్నప్పుడు తన స్థాయిలో పరిష్కారానికి వీలుకాని సమస్య ఎదురైతే దాన్ని సీనియర్ల దృష్టికి తీసుకెళ్లడం బాధ్యత అవుతుంది. పరిష్కరించలేని సమస్య ఎదురైనప్పుడు నిరుత్సాహానికి గురై, సమస్యతో రాజీ పడకుండా, కొత్త ఆలోచనలతో పరిష్కార మార్గాలను అన్వేషిస్తే సృజనాత్మకత మెరుగుపడుతుంది. ఉద్యోగి సమస్యను పరిష్కరించలేనప్పుడు.. జట్టులోని ఇతర సభ్యుల సహకారం కోరడం ద్వారా సహోద్యోగులతో కమ్యూనికేషన్ మెరుగుపడుతుంది. సమస్య మూలాలను తెలుసుకోకుండా రాజీ పడితే ఉద్యోగులు ఆత్మవిశ్వాసం కోల్పోతారు. ఇది కెరియర్‌పై ప్రతికూల ప్రభావం చూపుతుంది.






# డిసెంబర్‌లో రికార్డ్ బ్రేకింగ్ ట్రీట్‌కి సిద్ధమవుతోంది



బాలీవుడ్ స్టార్ సారా అలీ ఖాన్ సొగసైన కోచర్ మూమెంట్



నవంబర్ వెళుతోంది.. డిసెంబర్ లో అడుగుపెడుతున్నాం. ఈ క్షణం నుంచి డిసెంబర్ 31 రాత్రి సెలబ్రేషన్స్ గురించి యూత్ ఎక్కువగా ఆలోచిస్తోంది. చాలా మంది సెలబ్రిటీలు క్రిస్మస్ తో పాటు, కొత్త సంవత్సరం వేడుకలను జరుపుకునేందుకు దేశ విదేశాల్లోని ఎగ్జోటిక్ లొకేషన్లకు బయల్దేరుతున్నారు. ఇలాంటి సమయంలో భారతదేశ ంలో రికార్డులు బ్రేక్ చేసేందుకు వస్తోంది ఒక హాలీవుడ్ సినిమా. అది కచ్చితంగా జేమ్స్ కామెరూన్ తెరకెక్కించిన అవతార్ 3.

అవతార్: ఫైర్ అండ్ యాష్ డిసెంబర్ 19న విడుదల కానుంది. అవతార్ ఫ్రాంఛైజీలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా రూపొందించిన ఈ చిత్రం మునుపటి భాగాల కంటే భారీ యాక్షన్ తో రక్తి కట్టిస్తుందని కామెరూన్ ఇప్పటికే ప్రకటించాడు. ఇది ప్రపంచవ్యాప్తంగా సరికొత్త రికార్డులను తిరగరాస్తుందని కూడా అంచనా వేస్తున్నారు. అయితే అవతార్ 3 ముందస్తు బుకింగుల పరిస్థితి భారతదేశంలో ఎలా ఉంది? ఇక్కడ బాక్సాఫీస్ వద్ద వసూళ్లు అసాధారణంగా ఉండటానికి ఛాన్స్ ఉందా? అనేది ట్రేడ్ నిపుణులు విశ్లేషిస్తున్నారు. అవతార్ ఫ్రాంఛైజీలో అవతార్ 1, అవతార్ 2 భారతదేశంలో అద్భుత వసూళ్లను సాధించాయి. 2022లో %-%అవతార్: ది వే ఆఫ్ వాటర్%-% మొదటి రోజు దాదాపు రూ. 39.90 కోట్లు వసూలు చేసింది. ఇది %-%అవెంజర్స్: ఎండ్‌గేమ్%-% తర్వాత భారతదేశంలో రెండవ అత్యధిక ఓపెనింగ్ వసూళ్లు సాధించిన హాలీవుడ్ చిత్రంగా రికార్డులకెక్కింది. తదుపరి పార్ట్ 3ని మొదటి రెండు భాగాల కంటే అత్యంత భారీగా విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. అయితే బుకింగులు కొంత నెమ్మదిగా ఉన్నాయి. దీనివల్ల ఓపెనింగ్ డే భారతదేశంలో 35 కోట్లు మించకపోవచ్చని భావిస్తున్నారు. అయితే రెండో భాగం కోసం దాదాపు 13 ఏళ్లు వేచి చూసిన ఆడియెన్ సినిమా థియేటర్లలోకి రాగానే ఉత్కంఠగా టికెట్లు బుక్ చేసారు. దీని కారణంగా ఓపెనింగ్ డే 39కోట్లు వసూలైంది. అయితే ఆరంభ వసూళ్లతో సంబంధం లేకుండా అవతార్ 3 భారతదేశంలో 500కోట్లు గ్యారెంటీగా వసూలు చేస్తుందని అంచనా వేస్తున్నారు. బుక్ మై షోలో 12లక్షలు పైగా ప్రజలు ఈ సినిమా చూడటానికి ఆసక్తిగా ఉన్నామని వెల్లడించారు. అందువల్ల ఓపెనింగ్ ల సంగతి ఎలా ఉన్నా కానీ, అవతార్ 3 గ్రాండ్ సక్సెసవుతుందని అంచనా వేస్తున్నారు.



డింపుల్ హయాతి ఆధునిక ఫ్యాషన్‌ని సినిమాటిక్ ఆకర్షణతో మిళితం చేసింది

# 'దంగల్' రికార్డులను టార్గెట్ చేసారా?




భారతీయ చిత్ర పరిశ్రమలో భారీ వసూళ్లు సాధించిన చిత్రమేది? అంటే అందరికీ గుర్తొచ్చేది %-%దంగల్%-%. అమీర్ ఖాన్ ప్రధాన పాత్రలో నితీష్ తివారీ తెరకెక్కించిన చిత్రం ఏకంగా 2000 కోట్ల వసూళ్లతో సరికొత్త రికార్డు సృష్టించింది. అదీ ఒకే భాగంగా రిలీజ్ అయి అన్ని కోట్ల వసూళ్లను రాబట్టింది. అయితే ఇండియాలో వసూళ్ల కంటే? చైనా మార్కెట్ నుంచే 1300 కోట్ల వసూళ్లను రాబట్టింది. ఇండియన్ మార్కెట్ నుంచి సాధించింది కేవలం 700 కోట్లు మాత్రమే. రెజ్లింగ్ నేథ్యంలో తెరకెక్కిన సినిమా కావడంతో చైనా ప్రేక్షకులు ఆ చిత్రానికి బ్రహ్మరథం పట్టారు.

**రికార్డులు తిరగ రాసేలా:**

ఇండియన్ బాక్సాపీస్ లెక్కల పరంగా చూస్తే %-%బాహుబలి%-, -%పుష్ప%-% లాంటి చిత్రాలు భారీ వసూళ్లు సాధించిన చిత్రాలుగా కనిపిస్తున్నాయి. వాటి సంగతి పక్కన బెడితే? 2000 కోట్ల రికార్డును తిరగరాసేది మళ్లీ నితీష్ తివారీనేనా అంటే? అవుననే అనాలి. ప్రస్తుతం రణబీర్ కపూర్, సాయిపల్లవి ప్రధాన పాత్రల్లో ఇతిహాసం %-%రామాయణాన్ని%-% రెండు భాగాలు గా తివారీ తెరకెక్కిస్తోన్న సంగి తెలిసిందే. ఈ సినిమా వందల కోట్లలో ఉంది. ఇప్పటికే మొదటి భాగం రామాయణం షూటింగ్ పూర్తయింది. వచ్చే ఏడాది దీపావళి సందర్భంగా తొలి భాగం రిలీజ్ కానుంది.

**హాలీవుడ్ లో భారతీయ కథలు:**

మొదటి భాగానికి సంబంధించి పోస్ట్ ప్రడక్షన్ పనులు కూడా వేగంగా జరుగుతున్నాయి. ఈ కథ కూడా విజువల్ ట్రీట్ గా హైలైట్ అవుతుందని నితీష్ చెప్పుకొచ్చాడు. రెండు సంవత్సరాల కష్టం రిలీజ్ అవుతుందని..తనకి కూడా లోలోపల టెన్షన్ ఉందన్నాడు. మరి ఈ సినిమా బాక్సాఫీస్ స్టామినా ఎంత? 2000 కోట్ల వసూళ్లు రాబట్టే సత్తా ఉందా? అంటే అందుకు అవకాశాలు కనిసిస్తున్నాయి. %-%రామాయణం%-% అంటే భారత్ లోనే కాదు ప్రపంచ దేశాల్లోనూ ఎంతే క్రేజ్ ఉంది. భారతీయ చారిత్రాత్మక అంశాలను ఆధారంగా చేసుకునే హాలీవుడ్ లో కూడా సినిమాలు చేస్తున్నారు.

**మోదీ పర్యటనలు కలిసొచ్చేలా:**

అవతార్ కథలకు స్పూర్తి భారతీయ పుస్తకాలే. భాగవతం, మహాభారతం వంటి వాటికి ప్రపంచ దేశాల్లో ఎంతోప్రత్యే కత ఉంది. అందులోనూ రాముడు..సీత.. అంజనేయుడు.. లంకేశ్వరుడు కథ అంటే? ఎంతో ఆసక్తిగానూ ఉంటుంది. ఆ కథకు విజువల్ ట్రీట్ ఇస్తోన్న చిత్రం కావడంతో? ప్రపంచ దేశాల్లో రామాయణం భారీ ఎత్తున రిలీజ్ ప్లానింగ్ రెడీ అవుతోంది. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను గౌరవించే దేశాల్లో ప్రత్యేకంగా రిలీజ్ చేయనున్నారు. మోదీ అధికారంలోకి రావడంతో భారతీయ హిందు సంప్రదాయాలు మరింత విశ్వవ్యాప్తమయ్యాయి. అది కూడా ఈ సినిమాకు ప్రధానంగా కలిసొచ్చే అంశంగా చెప్పొచ్చు. మరి ఈ అంచనాలను రామాయణం అందుకుంటుందా? లేదా? అన్నది చూడాలి.